



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 56 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఎన్.టి.ఆర్ జిల్లా మంగళవారం 10 మార్చి 2026 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 56 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : NTR DIST, TUE 10 MARCH 2026 PRICE : 5/- RS

Simultaneously Published form Tirupati, Chittoor,Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur

# గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దుతున్నాం

- నంద్యాల జిల్లా కొత్త బురుజులో రైతులకు పట్టాదార్ పాస్‌పుస్తకాల పంపిణీ
- ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ పేరుతో గత ప్రభుత్వం భూములు లాక్కునే ప్రయత్నం చేసిందన్న సీఎం
- రికార్డులు ట్యాంపరింగ్ కాకుండా క్యూఆర్ కోడ్, బ్లాక్ చైన్ టెక్నాలజీతో కొత్త పాస్‌పుస్తకాలు
- కేంద్ర సాయంతో రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని వెల్లడి
- గత ప్రభుత్వంలా విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపబోమని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం నంద్యాల జిల్లా కొత్త బురుజు గ్రామంలో రైతులకు కొత్త పట్టాదార్ పాస్‌పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులను కూటమి ప్రభుత్వం సరిదిద్దుతోందని స్పష్టం చేశారు. గత పాలకులు రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించారని, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ పేరుతో రైతులు, పేదల భూములను లాక్కునే ప్రయత్నం చేశారని ఆరోపించారు.రాజకీయ కక్ష సాధింపులు, అక్రమ ఆక్రమణల కోసమే గత ప్రభుత్వం 1.95 కోట్ల ఎకరాలను సెక్షన్ 22ఏ కింద నిషేధిత జాబితాలో పెట్టిందని సీఎం మండిపడ్డారు. తాము అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేసి, రికార్డుల్లోని తప్పులను సరిచేస్తున్నామని చెప్పారు. గత పాలకులు పాస్ పుస్తకాలపై, సర్వే రాళ్లపై తమ ఫోటోలు వేసుకుని రూ.750 కోట్లు వృథా చేశారన్నారు. రైతుల సమక్షంలోనే కొలతలు వేసి, వారి ఆమోదంతోనే ఎలాంటి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా కొత్త పుస్తకాలు ఇస్తున్నట్లు వివరించారు. క్యూఆర్ కోడ్, బ్లాక్ చైన్ టెక్నాలజీని వినియోగిస్తున్నామని, దీనివల్ల రికార్డులను ఎవరూ ట్యాంపరింగ్ చేయలేరని, అధికారులు తప్పు చేసినా ఇట్టే తెలిసిపోతుందని పేర్కొన్నారు.రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని సీఎం పునరుద్ఘాటించారు. ఇందుకోసం పూర్వోదయ పథకం కింద కేంద్రం రూ.30 వేల కోట్లు ఇస్తుందని తెలిపారు. కర్నూలులో డ్రోన్ సిటీ, అనంతపురంలో ఏరోస్పేస్ సిటీ ఏర్పాటు చేస్తామన్నారు. గత ప్రభుత్వం ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్ల భారం మోపిందని, కూటమి ప్రభుత్వం ఛార్జీలు పెంచబోదని హామీ ఇచ్చారు. అలాగే, తిరుపతి లడ్డూ వ్యవహారంపై ప్రతిపక్షం తప్పుడు ప్రచారం చేస్తోందని, శ్రీవారి పవిత్రతను దెబ్బతీసే ఎలాంటి చర్యలనూ సహించేది లేదని చంద్రబాబు హెచ్చరించారు. రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు.



## రేవేంద్రపాడులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి లోకేశ్

- మంత్రి నారా లోకేశ్ ఘనస్వాగతం పలికిన స్థానికులు, టీడీపీ శ్రేణులు
- భారీ ర్యాలీ మధ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన విద్యా, ఐటీ శాఖల మంత్రి
- ఎన్టీఆర్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు
- కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు

పెన్ పవర్ డెస్క్:మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం రేవేంద్రపాడులో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు లాంఛనంగా ఆవిష్కరించారు. ఇవాళ రేవేంద్రపాడు చేరుకున్న మంత్రి లోకేశ్ కు స్థానిక ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మధ్య ఉత్సాహభరిత వాతావరణంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ జరిగింది. విగ్రహావిష్కరణ తరువాత అక్కడ ఉన్న ఎన్టీఆర్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు లోకేశ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి వచ్చిన అభిమానులు, కార్యకర్తలతో

మిగతా 2లో



## అవి ప్రభుత్వ హత్యలే

- రాజమండ్రి కల్తీ పాల ఘటనలో 11 మంది మృతి
- ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యమే కారణమని షర్మిల తీవ్ర ఆరోపణ
- 11 ఏళ్లుగా లైసెన్స్ లేకుండానే వ్యాపారం జరిగిందని విమర్శ
- మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్
- బాధితులను పరామర్శించని జగన్‌పై కూడా విమర్శలు

మిగతా 2లో



## జమిలి ఎన్నికల వల్ల రాష్ట్ర ఎన్నికల ప్రాధాన్యత తగ్గుతుంది

- కేంద్ర ప్రభుత్వం చేతుల్లోకి అధికారాలన్నీ వెళతాయన్న స్టాలిన్
- అసలు సమస్య కంటే దారుణమైన పరిణామాలకు దారితీస్తుందని ఆందోళన
- జమిలి ఎన్నికలతో జాతీయస్థాయి పార్టీలకే ప్రయోజనమని ఆందోళన

మిగతా 2లో

## అమరావతిలో టీటీడీ ఆలయం కోసం రూ. 12.5 కోట్లు పెట్టి భూమి కొనడం ఏమిటి?

- అమరావతి వెంకటాయపాలెంలో శ్రీవారి ఆలయ నిర్మాణం
- సాధారణంగా ఆలయాల నిర్మాణానికి భక్తులు లేదా సంస్థలు ఉచితంగా భూములు ఇస్తారన్న భూమన
- భక్తుల సొమ్మును టీటీడీ దుర్వినియోగం చేసిందని విమర్శ

మిగతా 2లో





## వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో చెత్త సమస్య తీవ్ర రూపం దాల్చింది

పెన్ పవర్ డెస్క్:గత వైసీపీ ప్రభుత్వంపై ఏపీ మంత్రి నారాయణ విమర్శనాస్త్రాలు సంధించారు. జగన్ ఐదేళ్ల పాలనను 'చెత్త పాలన'గా అభివర్ణిస్తూ, ఆ సమయంలో పేరుకుపోయిన వ్యర్థాల సమస్య రాష్ట్రానికి పెను సవాలుగా మారిందని ఆయన మండిపడ్డారు. వైసీపీ హయాంలో పట్టణాల్లో పారిశుద్ధ్యం పడకేయడం వల్లే నేడు భారీస్థాయిలో చెత్త నిల్వలు పేరుకుపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ర రాష్ట్రవ్యాప్తంగా సుమారు

మిగతా 2లో




## ఏపీ మద్యం కుంభకోణం కేసు.. ఈడీ దర్యాప్తు ముమ్మరం


- ఈడీ విచారణకు హాజరైన ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, వెంకటేశ్ నాయుడు, చాణక్య
- రెండు గంటల విచారణ తర్వాత వెళ్లిపోయిన ధనుంజయరెడ్డి
- నగదు రూపంలో లావాదేవీలపై ఈడీ అధికారుల ప్రశ్నలు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో విచారణను ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ముమ్మరం చేసింది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న కె.ధనుంజయరెడ్డి , కృష్ణమోహన్‌రెడ్డి, వెంకటేశ్ నాయుడు, చాణక్య

మిగతా 2లో

## ఇరాన్‌కు రష్యా పూర్తి అండగా ఉంటుంది

- పశ్చిమాసియాలో గరిష్ట స్థాయికి చేరిన ఉద్రిక్తతలు
- ఇరాన్‌కు వ్యూహాత్మక మద్దతును ప్రకటించిన పుతిన్
- ఇరాన్ నేతల మృతి పట్ల తీవ్ర సంతాపం



పెన్ పవర్ డెస్క్: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరిన వేళ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇరాన్‌కు తన మద్దతును ప్రకటించారు. ఇజ్రాయెల్, అమెరికాలతో సాగుతున్న ఘర్షణల్లో మిత్రదేశమైన ఇరాన్‌కు మాస్కో అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన ముజ్తబా ఖమేనీకి పుతిన్ అభినందనలు తెలుపుతూ, ప్రస్తుత సంక్షోభ పరిస్థితుల్లో దేశాన్ని సమర్థవంతంగా నడిపించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. సరిహద్దుల్లో ఎదురవుతున్న సాయుధ

మిగతా 2లో

## రాజ్యసభ సభ్యులుగా వేం నరేందర్ రెడ్డి, అభిషేక్ సింఘ్వీ ఏకగ్రీవం



- రాజ్యసభ సభ్యులుగా తెలంగాణ నుంచి ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి, అభిషేక్ సింఘ్వీ
- ఇద్దరికీ ధృవపత్రాలు అందించిన రిటర్నింగ్ అధికారి
- సమస్యలను పరిష్కరించి కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తామన్న వేం నరేందర్ రెడ్డి

పెన్ పవర్ డెస్క్:తెలంగాణ సమస్యలను రాజ్యసభలో, ఢిల్లీలో వినిపిస్తానని రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ తరఫున రాజ్యసభ సభ్యులుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇద్దరికీ రిటర్నింగ్ అధికారి ధృవపత్రాలను

మిగతా 2లో

## ఈశాన్య రాష్ట్రాల ప్రజలకు ఢిల్లీ సేఫ్ కాదు బీజేపీ ఎంపీ సంచలన వ్యాఖ్యలు

- జాతి వివక్ష, దాడుల ఘటనల పట్ల ఆందోళన వ్యక్తం చేసిన ఎంపీ
- బలమైన, చట్టపరమైన చట్రాలు అవసరమన్న బీజేపీ ఎంపీ
- అట్రాసిటీ లాంటి చట్టాన్ని తీసుకురావాలని విజ్ఞప్తి



పెన్ పవర్ డెస్క్:అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన బీజేపీ ఎంపీ తపిర్ గావో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలోని ఈశాన్య రాష్ట్రాల ప్రజల భద్రతపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తమ ప్రజలకు ఢిల్లీ సురక్షితం కాదని ఆయన అన్నారు. దేశ రాజధానిలో జాతి వివక్ష, దాడుల సంఘటనలు ఆందోళనకరమని పేర్కొన్నారు.

మిగతా 2లో

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సైబర్ క్రైమ్ ఎస్సైలు

- రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన ఎల్బీనగర్ సైబర్‌క్రైమ్ ఎస్సైలు
- ఒక కేసు విషయంలో లక్ష రూపాయల లంచం డిమాండ్ చేసిన వైనం
- ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేసిన బాధితుడు




మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

## ప్రమాదపుటంచున ప్రజారోగ్యం

ఆహార భద్రత ఏ ప్రభుత్వానికైనా అత్యంత ప్రాథమిక బాధ్యతల్లో ఒకటి. ప్రజలు తాగే పాలు, తినే తిండి భద్రంగా ఉన్నాయా అనే విషయంలో నమ్మకం లేకపోతే, పాలనపట్ల తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతాయి. భారతదేశంలో తరచుగా వెలుగులోకి వస్తున్న పాలకల్తీ ఘటనలు, అలాగే నిద్రపోతున్న నియంత్రణ వ్యవస్థ, అమలు కాని ఆహార భద్రత చట్టాలు, ఆహార భద్రతను నిర్ధారించాల్సిన వ్యవస్థ ఇంకా సరైన స్థాయిలో పనిచేయడం లేదని స్పష్టంగా చూపిస్తున్నాయి. ఒకే వ్యాపారి సరఫరా చేసిన కల్తీ పాలు తాగినందున వందకుపైగా కుటుంబాలు ప్రభావితమయ్యాయి. తొమ్మిది మంది తీవ్రమైన మూత్రపిండ వైఫల్యంతో ప్రాణాలు కోల్పోయారు. చిన్నపిల్లలు సహా పలువురు ఇంకా పదుల సంఖ్యలో వెంటిలేటర్‌పై ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ దుర్ఘటన తర్వాత కూడా కల్తీ పదార్థాన్ని గుర్తించడానికి రాష్ట్రం వెలుపల ఉన్న ప్రయోగశాలల నివేదికలు రావాల్సి వచ్చింది. స్థానిక స్థాయిలో తక్షణంగా పరీక్షించే సామర్థ్యం లేకపోవడంవల్ల, ప్రమాదాన్ని ముందుగానే అరికట్టాల్సిన వ్యవస్థ ప్రాణనష్టాల తర్వాత మాత్రమే స్పందించింది. ఇలాంటి సమయంలో ఆహార భద్రత మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రాధాన్యంగా ఉండాలి. అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రస్తుతం డ్రాఫ్ట్ పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీపై దృష్టి సారించింది. పోషణ –శిక్ష సురక్ష ప్యాకేజ్‌ద్వారా రాష్ట్రంలో మొత్తం ఫెర్టిలిటీ రేటును 1.5 నుంచి 2.1కు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. మూడో బిడ్డకు ప్రోత్సాహకరంగా ప్రసవ సమయంలో రూ. 25,000, ఐదేళ్లపాటు ప్రతి నెల రూ. 1,000 ఆర్థిక సహాయం, 18 ఏళ్ల వరకు ఉచిత విద్య ఇవ్వాలని ప్రతిపాదించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో ఈ విధానాన్ని ప్రవేశపెడుతూ, జననాల రేటు తగ్గిపోతే జపాన్, ఇటలీ, దక్షిణకొరియా వంటి దేశాల్లో ఎదురైన జనాభా సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీర్ఘకాలిక జనాభా ప్రణాళిక అవసరమే అయినప్పటికీ, పాలకల్తీ వంటి తక్షణ ప్రజాఆరోగ్య సమస్యలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని విమర్శకులు అంటున్నారు.

దేశవ్యాప్తంగా కూడా పాలనాణ్యతపై ఆందోళన కలిగించే విషయాలు బయటపడుతున్నాయి. భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ నిర్వహించిన సర్వేలు, పెద్ద సంఖ్యలో పాల నమూనాలు నాణ్యత ప్రమాణాలను తీరకపోవడం చూపిస్తున్నాయి. పాలలో నీరు కలపడం అత్యంత సాధారణమైన కల్తీ విధానం. దీనివల్ల పాలపోషక విలువ తగ్గిపోవడమే కాకుండా, కలుషిత నీరు వాడితే పురుగుమందులు, భారీ లోహాలు వంటి హానికర పదార్థాలు కూడా చేరే ప్రమాదం ఉంది. కొన్ని నమూనాల్లో డిటర్జెంట్లు, యూరియా, స్టార్చ్, గ్లూకోజ్, ఫార్మలిన్ వంటి పదార్థాలు కూడా కనిపించాయి. ఇవి పాల మందాన్ని పెంచడానికి లేదా నిల్వకాలాన్ని పెంచడానికి ఉపయోగిస్తారు. అయితే ఇవి ఆరోగ్యానికి తీవ్రమైన ప్రమాదాన్ని కలిగిస్తాయి. వైద్య పరిశోధనలు చూపుతున్నట్లుగా, ఇటువంటి కల్తీ పదార్థాలు జీర్ణాశయ సమస్యలు, ఆహార విషబాధ, అవయవాల నష్టం, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు కారణమవుతాయి. మునుపటి సర్వేలు పరీక్షించిన నమూనాల్లో దాదాపు 70 శాతం నాణ్యత ప్రమాణాలను తీరలేదని సూచించాయి. అయితే అన్ని నమూనాలు ప్రమాదకరంగా ఉండేవి కావు.

ఎఫ్ఎస్ఎస్ఏఐ నిర్వహించిన సమగ్ర జాతీయ సర్వేలో దేశవ్యాప్తంగా 6,432 నమూనాలను పరీక్షించారు. వాటిలో కొద్దిపాటి నమూనాల్లో మాత్రమే హైడ్రోజన్ పెరాక్సైడ్, డిటర్జెంట్లు, యూరియా వంటి ప్రమాదకర కల్తీలు కనిపించాయి. కానీ దాదాపు 41 శాతం నమూనాలు కొవ్వు, సాలిడ్ నాట్ ఫ్యాట్ వంటి ముఖ్య నాణ్యత ప్రమాణాలను తీరలేదని వెల్లడైంది. ఈ సర్వేలో 5.7 శాతం నమూనాల్లో అఫ్లాటాక్సిన్ ఎం1 అవశేషాలు కనిపించాయి. ఇది పశువులకు ఇచ్చే ఆహారంలో కలుషితం కారణంగా పాలలో చేరుతాయి. ఇది డెయిరీ వ్యవసాయం, సరఫరా నిర్వహణలో ఉన్న సమస్యలను సూచిస్తుంది. ఈ వివరాలు పాల భద్రత, పాల నాణ్యత మధ్య ఉన్న ముఖ్యమైన తేడాను చూపిస్తున్నాయి. భద్రత నాణ్యతను నిర్ధారించడం కేవలం నియంత్రణ సమస్య కాదు, అది కీలకమైన ప్రజాఆరోగ్య బాధ్యత. ప్రభుత్వాలు ఆహార పరీక్షా ప్రయోగశాలలను బలోపేతం చేయాలి, తగిన సంఖ్యలో నిపుణులను నియమించాలి, డెయిరీ సరఫరా వ్యవస్థపై కఠిన పర్యవేక్షణ అమలు చేయాలి. ఈ చర్యలు తీసుకోకపోతే, ప్రతి రోజు కోట్లాది వినియోగదారుల మనసులో ఒక ప్రశ్న మిగిలిపోతూనే ఉంటుంది. మనము తాగే పాలు నిజంగా భద్రమేనా?

# ఈశాన్య రాష్ట్రాల ప్రజలకు ఢిల్లీ సేఫ్ కాదు

# బీజేపీ ఎంపీ సంచలన వ్యాఖ్యలు

- మొదటి పేజి తరువాయి

ఈ అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తుతానని అన్నారు. ఈశాన్య ప్రాంతానికి చెందిన ప్రజల రక్షణకు బలమైన చట్టపరమైన చట్రాలు అవసరమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతోపాటు బీజేపీ ప్రభుత్వం ఉన్న దేశ రాజధానిలో ఈశాన్య ప్రజలపై జరుగుతున్న దాడుల పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈశాన్య రాష్ట్రాల ప్రజలపై జాతి వివక్షత చూపడంతోపాటు దాడులు జరుగుతున్నాయని అన్నారు. ఢిల్లీలోనే కాదు, దేశవ్యాప్తంగా ఉన్న అన్ని మెట్రోపాలిటన్ నగరాల్లో కూడా ఈశాన్య ప్రాంతాల ప్రజలు జాతి వివక్ష, దాడులు, హత్యలను ఎదుర్కొంటున్నారని వాపోయారు. కేంద్ర హోంమంత్రిని కలిసి అట్రాసిటీ లాంటి చట్టాన్ని తీసుకురావాలని కోరతామని తపిర్ గావో అన్నారు.

# అవి ప్రభుత్వ హత్యలే

రాజమండ్రిలో కల్తీ పాలు తాగి 11 మంది మరణించడంపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా స్పందించారు. ఈ మరణాలను ప్రభుత్వ హత్యలుగా అభివర్ణించిన ఆమె, రాష్ట్ర ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యం, ఆహార భద్రతా వైఫల్యమే ఈ ఘోరానికి కారణమని ఆరోపించారు.

నేడు రాజమండ్రిలోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఇది ప్రమాదం కాదని, అధికారుల ఉదాసీనత వల్లే జరిగిందని అన్నారు. వరలక్ష్మి అనే పాల వ్యాపారి దాదాపు 11 ఏళ్లుగా ఎలాంటి లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తున్నా, ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం దారుణమని విమర్శించారు. అధికారులకు తెలియకుండా ఇన్నేళ్లుగా అక్రమ వ్యాపారం ఎలా సాధ్యమైందని ఆమె ప్రశ్నించారు. ఇథిలీన్ గ్లైకాల్ కలిపిన పాలు తాగడం వల్లే పలువురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారని, కొందరు వెంటిలేటర్‌పై ప్రాణాలతో పోరాడుతున్నారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పాలు, నెయ్యి, మద్యం, తాగునీరు సహా అన్ని నిత్యావసరాలు కల్తీమయం అవుతున్నా, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రాజమండ్రి వంటి నగరానికి ఒక్కరే ఫుడ్ సేఫ్టీ అధికారి ఉండటం, ఆయన కూడా స్థానికంగా అందుబాటులో లేకపోవడం సిబ్బంది కొరతకు నిదర్శనమన్నారు. ఈ ఘటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నైతిక, పరిపాలనా బాధ్యత వహించాలని షర్మిల డిమాండ్ చేశారు. ఫుడ్ సేఫ్టీ విభాగంలో వెంటనే భారీగా నియామకాలు చేపట్టి, కఠిన తనిఖీలు నిర్వహించాలన్నారు. మృతుల కుటుంబాలకు ప్రకటించిన రూ. 10 లక్షల పరిహారాన్ని రూ. 25 లక్షలకు పెంచాలని కోరారు. బాధితులను మాజీ ముఖ్యమంత్రి జగన్ ఇప్పటివరకు పరామర్శించకపోవడం సరికాదని అన్నారు. సామాన్య ప్రజల పట్ల ఆయన వైఖరి ఏంటో దీని ద్వారా తెలుస్తోందని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ఆహార భద్రతా నిబంధనలను కఠినంగా అమలు చేయకపోతే ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం అవుతాయని హెచ్చరించారు.

## జమిలి ఎన్నికల వల్ల రాష్ట్ర ఎన్నికల ప్రాధాన్యత తగ్గుతుంది

వన్ నేషన్ వన్ ఎలక్షన్ (జమిలి ఎన్నికలు) వల్ల రాష్ట్ర ఎన్నికల ప్రాధాన్యత తగ్గిపోతుందని, కేంద్ర ప్రభుత్వం చేతుల్లోకి అధికారాలన్నీ వెళతాయని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మండిపడ్డారు. జమిలి ఎన్నికల విధానంపై ఆయన స్పందిస్తూ, ఈ విధానం దేశానికి ఒక పరిష్కారం చూపిస్తుందేమో కానీ, అసలు సమస్య కంటే దారుణమైన పరిణామాలకు దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. లోక్ సభకు, రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు జరపడమంటే భారతదేశ సమాఖ్య నిర్మాణం, ప్రజాస్వామ్య వైవిధ్యం దెబ్బతింటుందని అన్నారు. రాష్ట్రాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు కాలరాసినట్లవుతుందని విమర్శించారు. జమిలి ఎన్నికలు జరిగితే జాతీయ స్థాయి పార్టీలకే ప్రయోజనం చేకూరుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాంతీయ సమస్యలు, ప్రజల మనోభావాలు పక్కకు వెళతాయని అన్నారు. కేవలం ఖర్చు తగ్గుతుందనే కారణంతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయకూడదని అన్నారు.

# వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో చెత్త సమస్య తీవ్ర రూపం దాల్చింది

- మొదటి పేజి తరువాయి

కోటి 53 లక్షల టన్నుల చెత్త నిల్వలు పేరుకుపోయాయని గుర్తించినట్లు మంత్రి వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేపట్టి, ఇప్పటివరకు కోటి 15 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేశామని వివరించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే పది 'వేస్ట్ టు ఎనర్జీ' (చెత్త నుంచి విద్యుత్) ప్లాంట్లు ప్రారంభించామని, వాటిలో రెండు పూర్తి చేశామని గుర్తుచేశారు. జగన్ ప్రభుత్వం ఆ ప్లాంట్లను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం వల్లే నేడు రాష్ట్రంలో చెత్త సమస్య ఇంత తీవ్రరూపం దాల్చిందని ఆయన ధ్వజమెత్తారు.

భవిష్యత్తులో ఈ సమస్య తలెత్తకుండా ప్రధాన నగరాల్లో పీపీపీ పద్ధతిలో అత్యాధునిక వేస్ట్ ఎనర్జీ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని నారాయణ పేర్కొన్నారు. వ్యర్థాల నిర్వహణలో శాస్త్రీయ పద్ధతులను

అనుసరిస్తూ రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లా అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన ఆయన, పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, తాగునీటి ప్రాజెక్టులను త్వరలోనే పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సైబర్ క్రైమ్ ఎస్సైలు

ఎల్బీనగర్ సైబర్‌క్రైమ్ పోలీస్ స్టేషన్ కు చెందిన ఇద్దరు ఎస్సైలు ఏసీబీకి అడ్డంగా దొరికిపోయారు. ఒక కేసులో నిందితుడికి 41 నోటీసులు ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేసి ఏసీబీ అధికారులకు చిక్కారు. వివరాల్లోకి వెళితే... ఎల్బీనగర్ సైబర్‌క్రైమ్ విభాగంలో పనిచేస్తున్న ఎస్ఐ బాబునాయక్, ఎస్ఐ ప్రమోద్ ఒక కేసు విషయంలో నిందితుడిని ఇబ్బంది పెట్టకుండా ఉండేందుకు, నోటీసులు ఇచ్చే ప్రక్రియను పూర్తి చేసేందుకు లక్ష రూపాయలను లంచంగా డిమాండ్ చేశారు. దీనిపై బాధితుడు అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించడంతో వారు పక్కా ప్లాన్ వేశారు. ఫిర్యాదుదారు నుంచి ఆ లక్ష రూపాయల నగదును ఎస్ఐలు తీసుకుంటుండగా, మాటు వేసిన ఏసీబీ అధికారులు వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం ఎల్బీనగర్ సైబర్‌క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఏసీబీ బృందాలు విస్తృతంగా సోదాలు నిర్వహించాయి.

## అమరావతిలో టీటీడీ ఆలయం కోసం రూ. 12.5 కోట్లు పెట్టి భూమి కొనడం ఏమిటి?

ముఖ్యమంత్రి చంద్రబాబు, టీటీడీ ప్రస్తుత పాలకమండలిపై టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అమరావతిలోని వెంకటాయపాలెంలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి సంబంధించి టీటీడీ తీసుకున్న నిర్ణయాలను ఆయన తప్పుబట్టారు.

శ్రీవారిని కూడా రాజకీయ అవసరాలకు వాడుకునేలా చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని భూమన ఆరోపించారు. సాధారణంగా దేవుడి ఆలయాల నిర్మాణానికి భక్తులు లేదా సంస్థలు ఉచితంగా భూములు ఇస్తాయని, కానీ అమరావతిలో టీటీడీ ఆలయం కోసం రూ. 12.5 కోట్లు వెచ్చించి భూమిని కొనడం ఏంటని ఆయన ప్రశ్నించారు. టీటీడీ చరిత్రలో ఎప్పుడూ ఆలయాల కోసం భూమిని కొనుగోలు చేసిన దాఖలాలు లేవని, ఇది భక్తుల సొమ్మును దుర్వినియోగం చేయడమేనని మండిపడ్డారు. వివిధ ప్రైవేట్ సంస్థలకు ఉచితంగా భూములు కేటాయిస్తున్న ప్రభుత్వం, దేవుడికి మాత్రం భూమిని అమ్ముతోందని విమర్శించారు. టీటీడీ చెల్లించిన రూ. 12.5 కోట్ల సొమ్మును సీఆర్డీఏ వెంటనే వెనక్కి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

మరోవైపు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడిపై వస్తున్న వ్యక్తిగత ఆరోపణలపైనా భూమన స్పందించారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి పవిత్రమైన టీటీడీ చైర్మన్ పదవిలో ఉండటం సరికాదని, ఆయన వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల తిరుమలలో నెయ్యి ట్యాంకర్ బోల్తా పడటం వంటి ఘటనలు స్వామివారు ఆగ్రహించడమేనని ఆయన వ్యాఖ్యానించారు. తిరుమల పవిత్రతను కాపాడటంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని భూమన కరుణాకర్ రెడ్డి ధ్వజమెత్తారు.

## రేవేంద్రపాడులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి లోకేశ్

- మొదటి పేజి తరువాయి

ఆయన కాసేపు ముచ్చటించి, వారితో కలిసి ఫోటోలు దిగారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, దుగ్గిరాల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కాసరనేని జశ్వంత్, దుగ్గిరాల మండల టీడీపీ అధ్యక్షురాలు కేశినేని శ్రీఅనిత తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, స్థానికులు తరలిరావడంతో రేవేంద్రపాడులో కోలాహలం నెలకొంది.

## ఇరాన్‌కు రష్యా పూర్తి అండగా ఉంటుంది

- మొదటి పేజి తరువాయి

దురాక్రమ ణను తిప్పికొట్టడంలో ఇరాన్‌కు ముజ్తబా నాయకత్వం అవసరమని పుతిన్ పేర్కొన్నారు. ఇటీవల ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ ఖమేనీ సహా ఇతర అగ్రనేతల మృతిపై ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ ఆంక్షలు, యుద్ధ మేఘాల మధ్య రష్యా–ఇరాన్‌ల మధ్య బలపడుతున్న ఈ వ్యూహాత్మక బంధం పశ్చిమాసియా రాజకీయ సమీకరణాలను వేగంగా మారుస్తోంది. రష్యా ఇస్తున్న ఈ బహిరంగ హామీ ఇరాన్‌కు అంతర్జాతీయ స్థాయిలో భారీ నైతిక బలాన్ని చేకూర్చనుంది.

## ఏపీ మద్యం కుంభకోణం కేసు.. ఈడీ దర్యాప్తు ముమ్మరం

- మొదటి పేజి తరువాయి

ఈడీ విచారణకు హాజరయ్యారు. రెండు గంటల విచారణ తర్వాత కృష్ణమోహన్‌రెడ్డి వెళ్లిపోగా... ఇతర నిందితులను అధికారులు ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం పాలసీని ఎలా రూపొందించారు? కేవలం నగదు రూపంలోనే లావాదేవీలు ఎందుకు నిర్వహించారు? అనే అంశాలపై ఈడీ అధికారులు ఆరా తీశారు. ముఖ్యంగా పాప్యులర్ బ్రాండ్లను కాదని, కొత్త బ్రాండ్లకు అనుమతులు ఇవ్వడం వెనుక ఉన్న కారణాలపై సమాచారాన్ని రాబట్టేందుకు ఈడీ అధికారులు ప్రయత్నించారు.. ఈ కుంభకోణం వల్ల ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ. 4,000 కోట్ల నష్టం వాటిల్లిందని ఈడీ ప్రాథమికంగా అంచనా వేసింది. అక్రమ సొమ్మును షెల్ కంపెనీల ద్వారా మళ్లించి, తిరిగి నిందితుల ఖాతాల్లోకి చేరేలా ప్రణాళిక రచించినట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే ఈ కేసులో నిందితులైన రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డి, చాణక్యలకు చెందిన రూ. 441 కోట్లకు పైగా విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది.

## రాజ్యసభ సభ్యులుగా వేం నరేందర్ రెడ్డి, అభిషేక్ సింఘ్వీ ఏకగ్రీవం

- మొదటి పేజి తరువాయి

అందించారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించిన ఏఐసీసీ పెద్దలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ సమస్యలను రాజ్యసభలో, ఢిల్లీలో వినిపించి వాటిని పరిష్కరించే విధంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తానని అన్నారు.

## రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసు... సునీల్ నాయక్ విచారణ పొడిగింపు



ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ఐపీఎస్ అధికారి ఎం. సునీల్ నాయక్ ఐదో రోజు విచారణ ముగిసింది. గుంటూరులోని సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో విచారణ అధికారి, విజయనగరం ఎస్పీ దామోదర్ ఆయనను ప్రశ్నించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు.. దాదాపు ఏడు గంటల పాటు ఈ విచారణ కొనసాగింది. సీసీఎస్ స్టేషన్‌కు తరలించడానికి ముందు, సీఐడీ ప్రాంతీయ కార్యాలయంలో రఘురామ కస్టోడియల్ టార్చర్ ఘటనకు సంబంధించి పోలీసులు సీన్ రీక్రియేషన్ చేసినట్లు సమాచారం. గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు మార్చి 5 నుంచి 9వ తేదీ వరకు ఐదు రోజుల పాటు సునీల్ నాయక్ పోలీసుల విచారణకు హాజరయ్యారు. సోమవారంతో ఈ విచారణ ముగుస్తుందని అంతా భావించారు. అయితే, సునీల్ నాయక్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. ప్రభుత్వం తరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపించగా.. సునీల్ నాయక్ తరపు న్యాయవాదులకు వాదనలు వినిపించేందుకు న్యాయస్థానం మార్చి 12 వరకు అవకాశం కల్పించింది.

విచారణ అధికారి కోరిక మేరకు, మార్చి 12 వరకు విచారణకు హాజరుకావాలని హైకోర్టు సునీల్ నాయక్‌ను ఆదేశించింది. దీంతో మరో మూడు రోజుల పాటు ఆయనను విచారించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. గత ప్రభుత్వ హయాంలో రఘురామకృష్ణరాజు సీఐడీ కస్టడీలో ఉన్నప్పుడు కాళ్లు వాచి, నడవలేని స్థితిలో కోర్టుకు హాజరైన ఘటన ఈ కేసుకు ప్రధాన కేంద్రం అన్న విషయం తెలిసిందే.

# పవన్ కళ్యాణ్ పరిపాలనకు తిరుగులేని ప్రజామోదం
## జనసేన రాష్ట్ర కార్యదర్శి నాయబ్ కమాల్

పెన్ పవర్, గుంటూరు, మార్చి, 09. రాష్ట్ర డిప్యూటీ సీఎంగా , పలు కీలక మంత్రిత్వ శాఖలను సమర్ధవఃంతంగా నిర్వహిస్తున్న జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు అన్ని వర్గాల ప్రజల నుంచి పెద్దఎత్తున మద్దతు లభిస్తుందని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాయబ్ కమాల్ అన్నారు. అవినీతి మరక లేకుండా జవాబుదారీ పాలనతో ఆదర్శవంతమైన సుపరిపాలనకు శ్రీకారం చుట్టిన పవన్ కళ్యాణ్ నాయకత్వానికి విశేషమైన ప్రజామోదం లభిస్తుందని అయన హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం 17 డివిజన్ పరిధిలోని లాంచస్టర్ రోడ్డులో జనసేన నగర కార్యదర్శి మిద్దె నాగరాజు ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యమి సభ్యత్వ నమోదు కేంద్రాన్ని నాయబ్ కమాల్ సందర్శించారు. సభ్యత్వం తీసుకుంటున్న వారితో అయన పలు విషయాలపై చర్చించారు. పవన్ కళ్యాణ్ నాయకత్వం , భావజాలం పట్ల ప్రజాభిప్రాయం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయబ్ కమాల్ మాట్లాడుతూ ఉద్యమి సభ్యత్వ నమోదు ఉత్సాహంగా ఉద్రుతంగా ముందుకు సాగుతుందన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వం పట్ల , అయన నిస్వార్ధ పరిపాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. మహిళలు . యువకులు భారీగా సభ్యత్వ నమోదుకు మొగ్గు చూపుతున్నారని , రికార్డు స్థాయిలో సభ్యత్వాలు నమోదు కావటం ముదావహమని నాయబ్ కమాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నారదాసు ప్రసాద్ , జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి , నగర ప్రధాన కార్యదర్శి ఆనంద్ సాగర్ , కార్యదర్శి బందెల నవీన్, వీర మహిళ కూడాల సరోజిని , సుంకర వెంకట్ , షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.



# స్నేహా సొసైటీ సేవలు అనిర్వచనీయం
## – నిరుపేద విద్యార్థినికి రూ.51 వేల ల్యాప్ టాప్ అందజేత

పెన్ పవర్ రిపోర్టర్ కిషోర్ మార్చి 9 స్నేహా సొసైటీ పేద విద్యార్థులకు అందిస్తున్న సేవలు అనిర్వచనీయమని లంకపల్లి పీఏసీఎస్ చైర్ పర్సన్ యెనుముల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ఘంటసాల మండల పరిధిలోని మల్లాయిచిట్టూరు గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని కుంపటి తేజస్వినికి రూ.51 వేల విలువ గల ల్యాప్ టాప్ ను అందజేశారు. ఈ సందర్భంగా స్నేహా సొసైటీ ప్రతినిధి సామర్ల మల్లిఖార్జునరావు మాట్లాడుతూ స్నేహా సొసైటీ గౌరవ అధ్యక్షులు , హైదరాబాద్ లో ఉంటున్న కావూరి రవీంద్ర కుమార్ ను విద్యార్థి చదువు కోసం ల్యాప్ టాప్ అందించాలని కోరగా, ఆయన వెంటనే స్పందించి రూ.51 వేలు ఆర్థిక సాయం అందించారు. ఆ నగదుతో విద్యార్థినికి రూ.51 వేల విలువైన ల్యాప్ టాప్ ను అందించినట్లు తెలిపారు. విద్యార్థిని తల్లిదండ్రులు వ్యవసాయ పనులు చేసుకుంటూ విద్యార్థిని చదివించటంతో ఆర్థికంగా ఇబ్బందులు ఉండటంతో చదువు కోసం ల్యాప్ టాప్ కోసం స్నేహ సొసైటీని సంప్రదించినట్లు తెలిపారు. విద్యార్థిని ప్రస్తుతం గుంటూరులో బీ.టెక్ రెండవ సంవత్సరం చదువుతుందని, మహిళా దినోత్సవం సందర్భంగా ల్యాప్ టాప్ అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాయిచిట్టూరు నీటి సంఘం అధ్యక్షులు ఆవుల ధర్మ వెంకట నరసయ్య, మాజీ జడ్పీటీసీ లోయ నాగ శ్రీనివాసరావు, ఎస్.రామ్మోహనరావు, గంధం వీరాంజనేయులు, గ్రామస్థులు పాల్గొని ల్యాప్ టాప్ అందించటం జరిగింది. మంచిగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థితికి ఎదగాలని విద్యార్థిని కుంపటి తేజస్వినికి సూచించారు.



# ఆస్తిలో సమాన భాగం కల్పించిన ఘనత ఎన్టీఆర్ది... రాచకొండ లక్ష్మయ్య...

పెన్ పవర్, గుంటూరు, మార్చి, 09. అంతర్రా మహిళా దినోత్సవం సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యురాలు గల్లా మాధవి సన్మానించడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్న రజక కార్పొరేషన్ డైరెక్టర్ రాచకొండ నాగేశ్వరరావు జిల్లా అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య బీసీ రజక సామాజిక వర్గానికి చెందిన ప్రజా ప్రతినిధిగా అయినా సోదరి శాలువాతో సత్కారం చేయడం జరిగింది, ఈసందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు రాజకీయాల్లో వచ్చేవారికి 33% మహిళా రిజర్వేషన్ ఇచ్చిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ది ఆస్తిలో ఆడబిడ్డలకు సమాన హక్కు కల్పించిన ఎన్టీఆర్ స్ఫూర్తితో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతతో తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ మహిళా పక్షపాతిగానే పనిచేస్తోంది. మహిళల ఆర్థిక స్వావలంబన, భద్రత కోసం మన ప్రభుత్వం చేస్తున్న కృషి మరువలేనిది. ఆడపిల్లలు కి పల్లె గ్రామాల్లో బాత్రూంలోకి వెళ్లాలంటే ఇబ్బందికరంగా ఉందని వారికి బాత్రూములు కట్టించిన ఘనత చంద్రబాబు నాయుడు ఆడపిల్ల పుడితే ఐదు వేల రూపాయలు ఇచ్చినారు , డ్వాక్రా సంఘాలు లక్షలాది మంది మహిళలను ఇంటి గడప దాటించి, స్వయం ఉపాధితో పారిశ్రామిక వేత్తలుగా, ఆర్థికంగా స్వతంత్రులుగా తీర్చిదిద్దిన ఘనత తెలుగుదేళం దే. ఉచిత గ్యాస్ (దీపం 2.0)వంటింటి కష్టాలు తీర్చేందుకు, సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ.ఉచిత బస్సు ప్రయాణం,మహిళలకు ప్రయాణ స్వేచ్ఛను, సమాన అవకాశాలను కల్పిస్తూ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం.మహిళల భద్రత భద్రత విషయంలో జీరో టాలరెన్స్. దాడులు, ఆకతాయి పనులు, సోషల్ మీడియా వేధింపులపై ఉ క్కుపాదం మోపుతూ నిర్భయమైన వాతావరణం కల్పించడం. తల్లికి వందనం పేదరికం చదువుకు అడ్డం కాకూడదని, పిల్లలను బడికి పంపే ప్రతి తల్లికి ఏటా రూ. 15,000 సాయం.మహిళలు ఆర్థికంగా ఎదిగి, సంతోషంగా ఉంటేనే మన రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్ అవుతుంది. మహిళా సాధికారతే మన విధానంతో ముందుకు వచ్చిందని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు



# బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతే సేవ కార్యక్రమం...చెరుకూరి తిరుపతిరావు..



పెన్ పవర్, గుంటూరు, మార్చి, 09. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గుంటూరు జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతే సేవ కార్యక్రమం గుంటూరు పట్టణంలోని వెంగయ్య కాలనీలో జరిగింది ఈ ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య మహిళా కార్మికుల్ని సన్మానించి వారికి మెమొంటోస్ మరియు చీరలు 160 మందికి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సత్కారం పొందిన మహిళా పారిశుద్ధ్య కార్మికులందరూ ముక్తకంఠంతో నరేంద్ర మోడీ ని ప్రశంసించడం జరిగినది భారతీయ జనతా పార్టీ ప్రజలకు చేస్తున్న సంక్షేమ సేవలు ముఖ్యంగా మహిళల పట్ల ఆదరణ ప్రేమ అభిమానాలను చూపిస్తున్న నరేంద్ర మోడీ మరియు ఎన్డీఏ ప్రభుత్వాన్ని కొనియాడారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు ,బిజెపి సీనియర్ నాయకులు దారా సాంబయ్య , బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు , రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ తాడువాయి రామకృష్ణ , బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు దారా అంబేద్కర్, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కంతేటి బ్రహ్మయ్య గారు, బిజెపి ఎస్సీ మోర్చా జోనల్ ఇంచార్జ్ మేకల లక్ష్మణ్ , పల్నాడు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు మధుబాబు , బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిలు అబ్రహం , ఏసు బాబు , ఎస్సీ మోర్చా సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ పెరికల ఆనంద రాజు , ఎస్సీ మోర్చా నాయకులు బొందలపాటి చంద్రశేఖర్ . స్థానిక బిజెపి మండల అధ్యక్షులు రాజశేఖర్ గారు తదితరులు పాల్గొన్నారు.

# వసంత నవరాత్రులు నిర్వహించుకోవాలి
## బాపట్ల జిల్లా సంస్కృతి ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ



భట్టిప్రోలు, పెన్ పవర్ మార్చి, 9: మండల కేంద్రమైన భట్టిప్రోలులో సోమవారం జరిగిన సమరసత సేవా ఫౌండేషన్ సమావేశంలో పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ హిందువుల లో కుల భేదాలు లేకుండా ఐక్యత సాధిస్తూ హిందూ ధర్మ రక్షణకు పాటుబడాలని అన్నారు. ఉగాది 19వ తేదీ నుండి శ్రీరామనవమి 27వ తేదీ వరకు వసంత నవరాత్రులు ప్రతి దేవాలయాలలో రామాలయాలలో భజన సంకీర్తనలు సత్సంగాలు సాంస్కృతి కార్యక్రమాలు శోభాయాత్రలు వసంత నవరాత్రులుగా నిర్వహించుకోవాలన్నారు.రామాలయం లో ఉగాది రోజు పంచాంగ శ్రవణ కార్యక్రమం అద్దేపల్లి ఎస్టి కాలనీ నుండి పురవీధులలో శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ హేమశంకరరావు,కన్వీనర్ వేల్పూరి శ్రీనివాసరావు,ముద్దా లీలామోహనరావు, చింతల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా

# మంగళగిరి నులకపేటలో కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన మంత్రి లోకేష్...



పెన్ పవర్, గుంటూరు, మార్చి, 09. మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి పట్టణంలోని నులకపేటలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. శ్రీరంగం ఫౌండేషన్ సహకారంతో రూ.65 లక్షల సీఎస్ఆర్ నిధులు వెచ్చించి కమ్యూనిటీ హాల్ ను నిర్మించారు. ముందుగా నులకపేటకు చేరుకున్న మంత్రి లోకేష్ కు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి కమ్యూనిటీ హాల్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అందరితో కలిసి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ వ్యవస్థాపకులు పి.చంద్ర కిరణ్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీ దేవి, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, తాడేపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎంటీఎంసీ కమిషనర్ షేక్ అలీమ్ బాషా పాల్గొన్నారు.

# చల్లపల్లి రైతు బజార్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.




చల్లపల్లి పెన్ పవర్ మార్చి9 చల్లపల్లి రైతు బజార్ లో ఆదివారం ఉమెన్స్ డే వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు మహిళ మణులు ఉత్సాహంగా పాల్గొని గులాబి పూలతో మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు కేక్ కట్ చేసి తినిపించుకున్నారు ఒకరి నొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ చంద్రమోహన్ మాట్లాడుతు మహిళలు సాధించిన విజయాలు మునుముందు నిర్వహించే కార్యక్రమాలపై మహిళా దినోత్సవం వేదిక లాంటిది అన్నారు మహిళలు బాలికలు రక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చట్టాలను అమలు చేస్తున్నాయని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం మహిళా దినోత్సవం సందర్భంగా ఆరోగ్య మహిళ వడ్డీ లేని రుణాలు తదితర కార్యక్రమాలను జిల్లాలో చేస్తున్నారని తెలియజేశారు జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టాలని పేర్కొన్నారు ప్రపంచంలో సగభాగానికి పైగా మహిళలే ఉ న్నారని ఎన్నో రంగాల్లో ముందుకు రాణిస్తున్నారు అని తెలిపారు ప్రభుత్వం మహిళలకు రిజర్వేషన్ల ద్వారా ఎన్నో అవకాశాలను కల్పిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో రైతు బజార్ సిబ్బంది వేముల లక్ష్మి తిరుపతమ్మ, రైతు బజార్ కూరగాయల వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తల్లి తిరుణాల మహోత్సవంలో పాల్గొన.. ఎమ్మెల్యే గళ్ళా మాధవి...



పెన్ పవర్, గుంటూరు, మార్చి, 09. గుంటూరు నగరంలోని శ్రీనివాసరావు పేటలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తల్లి వారి 31వ తిరుణాల మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రసాదాల వితరణ కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వయంగా భక్తులకు ప్రసాదాలు వడ్డించారు. సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.. శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తల్లి తిరుణాల మహోత్సవాలు భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యతను పెంచుతాయని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మన సంప్రదాయాలు, సంస్కృతిని తరతరాలకు చేరవేసే గొప్ప వేదికలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. భక్తులందరూ సుఖసంతోషాలతో ఉండాలని తల్లిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



భట్టిప్రోలు, పెన్ పవర్ మార్చి, 9: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామపంచాయతీ పరిధిలో,భట్టిప్రోలు..అద్దేపల్లి ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. సంఘం.గౌరవ అధ్యక్షులు తూనుగుంట్ల లక్ష్మీపార్వతి మహిళా సంఘ ప్రెసిడెంట్ తూనుగుంట్ల నాగ సుధారాణి,సెక్రటరీ ఎందురి సూర్యప్రభ, ట్రెజరర్ బొమ్మిశెట్టి శ్రీ వాణి ఆధ్వర్యంలో ప్రసంగాలు నిర్వహించారు.గ్రూప్ గేమ్స్ నిర్వహించారు. తూనుగుంట్ల హారిక, మద్దుల నలిని,బుర్లే రోజా రాణి,కూరాళ్ళ సైదేస్వరి,నాలం అరుణ,మాటూరు గృహలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. మహిళల ప్రతిభ, హక్కులు, నాయకత్వం గురించి ఈ ఏడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవ థీమ్ అయిన గివ్ టూ గెయిన్ గురించి,పలు రంగాల్లో మహిళలు అభివృద్ధి చెందుతున్నారని, సైన్యంలో కూడా మహిళలు బాధ్యతలు వహిస్తున్నారని పేర్కొన్నారు.భట్టిప్రోలు గ్రామంలో కూడా మహిళా పురోగతికికృషిజరుగుచున్నదని, పలు అంశాల పై ప్రసంగించారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వ యంత్రాంగం



పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 9' ప్రజలకు ఎదురయ్యే ప్రతి సమస్యను పరిష్కరించటం కోసమే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తహసీల్దార్ శ్రీదేవి తెలియజేశారు సోమవారం కర్లపాలెం తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రభుత్వం ప్రతి సోమవారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని ఈ కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగించుకుని వారి సమస్యలకు పరిష్కారం పొందాలన్నారు మండలంలో ఉన్న అన్ని శాఖల వారు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారని వారి సమస్యను అర్జీల రూపంలో అందజేస్తే పరిష్కారం లభిస్తుంది అన్నారు.

# ఆస్తి పన్ను చెల్లించి బాధ్యత చాటుకోవాలి: మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు





చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 09 : చిలకలూరిపేట : పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, అందులో భాగంగా సకాలంలో ఆస్తి పన్ను చెల్లించి బాధ్యత చాటుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు పిలుపునిచ్చారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకోవడంతో, బకాయిల వసూలుపై మున్సిపల్ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. కమిషనర్ పి శ్రీహరి బాబు ఆదేశాల మేరకు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు పర్యవేక్షణలో సోమవారం పట్టణంలో పన్నుల వసూలు కార్యక్రమాన్ని అధికారులు ముమ్మరం చేశారు. ఆర్.ఐలు షేక్ అబ్దుల్ ఖాదర్, గిరి ఆధ్వర్యంలో సిబ్బంది వివిధ వార్డుల్లో పర్యటించి పన్నులు సేకరించారు. ఈ సందర్భంగా సోమవారం ఒక్కరోజే లక్షలాది రూపాయల పన్ను వసూలైనట్లు అధికారులు వెల్లడించారు. బకాయిదారులు త్వరితగతిన స్పందించి జరిమానాలు పడకుండా పన్నులు చెల్లించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# టిడ్కో నివాసితులకు రేషన్ అందుతోందా?

## – ఆరా తీసిన మున్సిపల్ చైర్మన్ రఫానీ

### ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో క్షేత్రస్థాయి పరిశీలన



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 09 : చిలకలూరి పేట:పట్టణంలోని 52 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన టిడ్కో గృహ సముదాయాల్లో నివసిస్తున్న లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు, రేషన్ సక్రమంగా అందుతున్నాయా లేదా అనే అంశంపై మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ ఆరా తీశారు. స్థానిక ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు సోమవారం టిడ్కో ప్రాంతాన్ని సందర్శించి, రేషన్ పంపిణీ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా రేషన్ తీసుకోవడానికి వచ్చిన లబ్ధిదారులతో చైర్మన్ నేరుగా మాట్లాడారు. నిత్యావసర వస్తువులు సకాలంలో అందుతున్నాయా? పంపిణీలో ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? అని అడిగి తెలుసుకున్నారు.ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు సూచనల మేరకు టిడ్కో నివాసితుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ తనిఖీ నిర్వహించారు.రేషన్ పంపిణీపై నివాసితుల నుండి అభిప్రాయాలను సేకరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎటువంటి అంతరాయం లేకుండా రేషన్ అందేలా చూడాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.ఈ పర్య టనలో మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు మరియు టిడ్కో నివాసితులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్

### సమస్యలు విన్నవించుకున్న 32 మంది అర్జుదారులు

### సత్వరం చర్యలు తీసుకొని భాదితులకు న్యాయం చేయాలి జిల్లా ఎస్పీ శ్రీ బి.ఉమామహేశ్వర్





పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 9: పిజీఆర్ఎస్ ద్వారా వచ్చే అర్జీలపై సత్వరం చట్టపరమైన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ గారు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని పలు ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారుల యొక్క వ్రాతపూర్వక అర్జీలను ఎస్పీ స్వయంగా స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం, ఆ సమస్యలను చట్టపరిధిలో పరిష్కరిస్తామని బాధితులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులతో ఫోన్ లో మాట్లాడి, ఫిర్యాదులపై తక్షణ విచారణ చేపట్టి చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిజీఆర్ఎస్ అర్జీలను పరిష్కరించడంలో అలసత్వం వహిస్తే ఉపేక్షించబోమని అధికారులను హెచ్చరించారు. బాపట్ల జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భూ వివాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు వంటి ఇతర పలు సమస్యలపై మొత్తం 32 అర్జీలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్, పిజీఆర్ఎస్ సెల్ ఇన్‌స్పెక్టర్ పి.ప్రభాకర్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది





పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి9: శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు అన్నారు కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో మండల పరిషత్ నిధులు, రాంజీ ఉపాధి హామీ పథకం నిధులు 17 లక్షలతో నిర్మించనున్న రహదారులు,హిందూ శ్వసాన వాటిక దహన సంస్కార షెడ్ నిర్మాణంకు శంకుస్థాపన పూజలు చేశారు. తొలత ఎమ్మెల్యే నరేంద్రవర్మరాజుకు టీడీపీ సీనియర్ నాయకులు మడా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టపాసులు కాల్చుతూ, పూలు చల్లుచు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నరేంద్రవర్మరాజు మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా గ్రామ పెద్దలందరూ కలసి గ్రామాభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలన్నారు.గ్రామ పెద్దలు 10 మంది కమిటీ సభ్యులు ఏర్పడి సమస్యలు ఏమైనా ఉంటే ఉండి నా దృష్టికి తెస్తే వారితో కలిసి పనిచేసి సమస్యలను పరిష్కరించి గ్రామ అభివృద్ధి కి పాటు పడదామన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీదేవి,ఎంపిడిఓ అద్దూరి శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ ఏ ఈ రమేష్, జడ్పీటీసీ, పిట్ల వేణుగోపాల్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు నక్కల వెంకటస్వామి, బాపట్ల టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మద్దాల ముసలయ్య,ఎంపిటిసి తాండ్ర సాంబశివరావు,నాయకులు మాడా శ్రీనివాసరావు, మునిపల్లె చిన్న,గరిగంటి శ్రీనివాసరావు,బుల్లియ్య, మాజీ ఎంపీటీసీ బాజీ, రత్నబాబు,బ్రహ్మయ్య,శ్రీనివాసరెడ్డి, వాసు, గోసాని రాంబాబు, కంటేటి ప్రసాద్,నర్రవుల బ్రహ్మయ్య,నాగాంజనేయులు, గోపీ తదితరులు పాల్గొన్నారు

# క్లస్టర్ వ్యవస్థతో టిడిపి బలోపేతం

### ఎన్టీఆర్ ఆశయాలే పార్టీకి మార్గదర్శకం

### ఎన్నికలు ఏవైనా టిడిపిదే విజయం

### మండల అధ్యక్షులు,క్లస్టర్ ఇంచార్జిలు సమన్వయంతో పనిచేయాలి

### రాష్ట్ర అభివృద్దే చంద్రన్న సంకల్పం

### శిక్షణ శిబిరంలో ఎమ్మెల్యే ఏలూరి



పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 9: పేదల సంక్షేమం, తెలుగు జాతి గౌరవం కోసం ఎన్టీఆర్ చూపిన మార్గంలోనే తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతోందని, ఎన్టీఆర్ సిద్ధాంతాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్నారని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.సోమవారం మంగళగిరిలోని టిడిపి జాతీయ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలకు నిర్వహించిన శిక్షణా శిబిరంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఎన్టీఆర్ ఆశయాలే టిడిపి బాటగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజల కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం అని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

క్లస్టర్ వ్యవస్థ పార్టీకి పునాది....

పార్టీ బలోపేతానికి క్లస్టర్ వ్యవస్థ కీలకమని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సమన్వయంతో పనిచేస్తే పార్టీ మరింత బలపడుతుందని చెప్పారు. ప్రతి నాయకుడు బాధ్యతతో పని చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఎన్టీఆర్ ఆశయాల సాధనకే టిడిపి కట్టుబాటు ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ కేవలం రాజకీయ పార్టీ కాకుండా తెలుగు ఆత్మగౌరవ ఉద్యమం అని ఏలూరి గుర్తు చేశారు. విలువలు, క్రమశిక్షణ, నిజాయితీ, సమాజ సేవ వంటి లక్షణాలే టిడిపి బలమని తెలిపారు. "సమాజమే దేవాలయం -- ప్రజలే దేవుళ్లు" అనే ఎన్టీఆర్ సిద్ధాంతం ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబమని పేర్కొన్నారు.

పసుపు జెండా ప్రతీకలు -- ప్రజల ఆశయాల ప్రతిబింబం...

పసుపు జెండా శుభం, సంపదలకు ప్రతీక అని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. పార్టీ గుర్తులైన గుడిసె, నాగలి, చక్రం రైతు--శ్రామికుల కృషిని సూచిస్తాయని చెప్పారు. సైకిల్ గుర్తు సామాన్యుడి పురోగతికి, ఆశయ సాధనకు ప్రతీకగా నిలుస్తుందని వివరించారు.

సామాన్యులకు నాయకత్వ అవకాశాలు....

టిడిపి ఆవిర్భావం తర్వాత రాజకీయాల్లో అట్టడుగు వర్గాలు, వృత్తి నిపుణులు, విద్యావేత్తలకు నాయకత్వ అవకాశాలు కల్పించబడినట్లు ఆయన తెలిపారు. అనేకమంది ఉన్నత చదువులు చదువుకున్న యువతకు రాజకీయంగా అవకాశాలు కల్పించారన్నారు. పెద్దలకు సముచిత గౌరవం ఇస్తూ.. యువతకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. అట్టడుగు వర్గాలకు రాజకీయంగా అవకాశాలు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీ దే అన్నారు.

చైతన్య రథయాత్రతో రాజకీయ చరిత్రలో మలుపు...

1982లో ఎన్టీఆర్ చేపట్టిన చైతన్య రథయాత్ర తెలుగు రాష్ట్రాల రాజకీయ చరిత్రలో కీలక మలుపుగా నిలిచిందని ఏలూరి పేర్కొన్నారు. ఆ యాత్ర ప్రజల్లో రాజకీయ చైతన్యాన్ని కలిగించడంతో పాటు తెలుగు గౌరవాన్ని నిలబెట్టిందని చెప్పారు.

ప్రతి ఎన్నికలో విజయమే లక్ష్యం....

పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ప్రతి ఎన్నికలో విజయం సాధించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో జరగనున్న కార్పొరేషన్లు,మున్సిపాలిటీలు, జడ్పిటిసిలు ఎంపీటీసీ ఎన్నికల్లో మండల అధ్యక్షులు క్లస్టర్ ఇన్చార్జిలు సమన్వయంతో తెలుగుదేశం పార్టీ జెండాను రెపరెపలాడించాలన్నారు. ఈ ప్రభుత్వంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.ఈ శిక్షణా శిబిరంలో పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

# రెవిన్యూ అధికారులు ఒక స్పూర్తితో పని చేయాలి

### ప్రతి నెల ఒక్కరోజు రెవిన్యూ డివిజన్ పరిధిలో రెవెన్యూ అధికారుల తో రెవెన్యూ సేవల పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుంది : జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు.






పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 9 ప్రజలకు రెవెన్యూ శాఖ ద్వారా అందుతున్న సేవలను బాధ్యతగా, పారదర్శకంగా స్పూర్తితో పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం చీరాల పట్టణం లోని ప్రవేటు కళ్యాణ్ మండపం నందు జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట, డి ఆర్ ఓ.గంగధర్ గౌడ్,ఏ డి. శేషగిరి రావు, ఆర్ డి ఓ,చంద్రశేఖర్ నాయుడులతో కలసి రెవిన్యూ సేవల పై మండలతహశీల్దార్లు,సర్వేయర్లు, వి ఆర్ ఓ లు గ్రామ సర్వేయర్లు తో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు రెవెన్యూ శాఖ ద్వారా అందుతున్న సేవలను బాధ్యతగా పారదర్శకంగా సమయ స్పూర్తితో సమన్వయశీ తో పని చేయాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వము అనుకుంటున్నానట్లు రెవిన్యూ లో పరిపాలన జరుగుతుందాన్న దాని పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొట్టమొదటి సారిగా చీరాల రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆర్ డి ఓ,తహశీల్దార్లు,సర్వేయర్లు, వి ఆర్ ఓ ల తో రెవెన్యూ సేవల పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తహశీల్దార్లు, వి ఆర్ ఓ లు మరియు సర్వేయర్లు గ్రామాల్లో తరచూ పర్యటిస్తూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు భూసంబంధిత సేవలు వేగంగా మరియు పారదర్శకంగా అందించేందుకు రెవిన్యూ అధికారులు కృషి చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న భూ వివాదాలు, పట్టాదారు పాసుబుక్స్, భూమి సర్వేలు, మ్యూటేషన్, వారసత్వ నమోదు వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న భూ సంబంధిత పథకాలు ప్రజలకు సులభంగా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశములో మండల తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, వి ఆర్ ఓ లు గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# మే 1న బుద్ధ జయంతి వేడుకలను జిల్లా యంత్రాంగం అధికారికంగా నిర్వహించాలి



భట్టిప్రోలు, పెన్ పవర్ మార్చి, 9: భారతదేశంలోనే అతి పురాతనమైన బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం పరిధిలోని భట్టిప్రోలు బౌద్ధ క్షేత్రం వద్ద మే 1న బుద్ధ జయంతి వేడుకలను జిల్లా యంత్రాంగం అధికారికంగా నిర్వహించాలని ది ఆది ఆంధ్ర నవ బుద్ధిష్ట్ సొసైటీ కార్యదర్శి న్యాయవాది దోవా రమేష్ రాంజీ విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు సోమవారం రేపల్లె ఆర్డీవో కార్యాలయ అధికారులకు వినతి పత్రాన్ని అందించారు. ప్రభుత్వ యంత్రాంగం భట్టిప్రోలు బౌద్ధ క్షేత్రం యొక్క ప్రాముఖ్యతను విశిష్టతను ప్రచారం కల్పించడంలో సంబంధిత శాఖాధికారులు దృష్టి సారించడకపోవడం శోచనీయమన్నారు. గత సంవత్సరం బుద్ధ జయంతి వేడుకలను ప్రభుత్వ యంత్రాంగం అధికారికంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ను కోరగా బుద్ధ జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో లేనందున ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారని, 2026 లో రాష్ట్ర ప్రభుత్వ అధికారికముగా నిర్వహించేటువంటి కార్యక్రమాలలో బుద్ధ జయంతి వేడుకలను చేర్చలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గత సంవత్సరం మే 6 న రాష్ట్ర సచివాలయంలో పర్యాటక రంగంపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో పర్యాటక ప్రాంతాల ప్రాముఖ్యతను బట్టి కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారని, సదరు ఆదేశాలననుసరించి జిల్లా అధికారులు దృష్టి సారించి మే 1వ తారీఖున భట్టిప్రోలు బౌద్ధ క్షేత్రం వద్ద భారీ స్థాయిలో బుద్ధ జయంతి వేడుకలను నిర్వహించాలని రాంజీ కోరారు.

# శనగ రైతుల్ని కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి – శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వినోదుల నరసింహ రావు.



గుంటూరు పెన్ పవర్ ప్రతినిధి మార్చి 09: గుంటూరు శివసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు వినోదుల నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రశీలో శనగ రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని ప్రకాశం జిల్లాలో రెండేళ్లుగా 14 లక్షల క్వింటాళ్ల నిల్వలు పేరుకుపోయాయని, ప్రభుత్వం ధర పెంచకపోవడంవల్ల ధర పెరిగితే అమ్ముకుందామని రైతులు శీతల గిడ్డన్గుల్లో నిల్వపెట్టారని రైతులు తమగోడు వెలబోసుకుంటున్నారని తెలియజేశారు.గతేడాది క్వింటా ధర రూ.10 వేలు ఉండగా, ఇప్పుడు రూ.5,400కు పడిపోయింది. ఈ ధరకు అమ్మితే నష్టం తప్పదని రైతులు వాపోతున్నారు. మళ్లీ సీజన్ రానే వచ్చింది. శనగ సాగుపై రైతులు ఇప్పుడు సందిగ్ధంలో ఉన్నారు. గతేడాది పండించిన పంట అలాగే ఉండడంతో మళ్లీ పంట వేస్తే పరిస్థితి ఏమిటనే ఆందోళన రైతులు చెందుతున్నారని శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వినోదుల నరసింహారావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లాలో లక్ష ఎకరాల్లోపైగా శనగ సాగు ఉంది. మిగతా పంటలతో పోలిస్తే పెట్టుబడి కొంత తక్కువ. కౌలు రైతులు కూడా శనగను సాగు చేస్తున్నారు. పొగాకు పంటకు ప్రత్యామ్నాయంగా పదేళ్ల క్రితం రైతులను శనగ వైపు మళ్లించారు. కోస్తా మండలాలతోపాటు పశ్చిమ ప్రాంతంలోని గిద్దలూరు నియోజకవర్గంలోనూ శనగ పంట విస్తారంగా సాగులో ఉంది. జిల్లాలో శనగ సాగుకు వాతావరణం కూడా అనుకూలం. పత్తికి ధరల్లేక దాన్ని వదిలేశారు.

# గరుడాచలం నాయుడు తూర్పు సత్ర నిర్మాణ పనులు పరిశీలించిన కోన రఘుపతి





పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 9: అన్ని అనుమతులు తెచ్చినా, పేరం గరుడాచలం నాయుడు తూర్పు సత్ర నిర్మాణం పూర్తి చేయడానికి ఇంత నిర్లక్ష్యమా ఎందుకు అని మాజీ శాసనసభ ఉపసభాపతి వైఎస్ఆర్సిపి బాపట్ల నియోజకవర్గం సమన్వయకర్త కోన రఘుపతి కూటమి నాయకులు లను ప్రభుత్వాని ప్రశ్నించారు. అన్ని అనుమతులు తెచ్చి పని ప్రారంభింపజేసినా కూడా పేరం గరుడాచల నాయుడు దాతృత్వంతో నిర్మించబడిన తూర్పు సత్రంలోని నూతన అపర కర్మల భవన సముదాయం పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టుగానే ఉండటం చాలా బాధాకరం అన్నారు. పార్టీలు రాజకీయాలు మారుతున్నా, ప్రభుత్వ యంత్రాంగం అనేది ఒక నిరంతర ప్రక్రియ అని కేపిఆర్ సర్కిల్ గా తీర్మానించిన పేరును పేరం గరుడాచలం పేరు మీద మార్చడానికి చేసే ప్రయత్నం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆ శ్రద్ధ ఏదో వారి పేరు మీద నిర్మిస్తున్న భవన నిర్మాణం పూర్తి చేయడంలో చూపిస్తే బాగుండేదని వారిద్దరూ మహానుభావులే వారి కీర్తి పెంచే విధంగా మన పనులు ఉండాలి మభ్య పుచ్చేటట్టు కాదు ఆనాడు తూర్పు సత్రం అభివృద్ధికి తటస్థలతో మేధావులతో ఔత్సాహితులతో కూడిన ఓ కమిటీ వేశామున్నారు. అంతేకాదు అభివృద్ధి కోసం దాతలు కూడా ముందుకు వచ్చారు. అధికారం మారినా, ప్రభుత్వం యంత్రాంగంతో పని చేయించుకోవడం అనేది చాలా ముఖ్యంఅని కాబట్టి ఇప్పటికైనా అందరితోను చర్చించి అందర్నీ అభివృద్ధిలో భాగస్వామ్యం చేసుకొని ముందుకు వెళితే చాలా మంచిదని తెలిపారు. ఇప్పటివరకు పనులు చేసిన కాంట్రాక్టర్కు నిధులు ఇచ్చారా లేదా అసలు లోపల గదుల నిర్మాణం అవసరాలకు పనికొస్తుందా లేదా ఇటువంటి ఆలోచనలు గాని పర్యవేక్షణ కూడా జరిగినట్టుగా ఇక్కడ కనిపించడం లేదని ఈ నిర్మాణాన్ని కేవలం గాలికి ధూళికి వదిలేసినట్టుగా కనబడుతున్నదని ఇప్పటికైనా సరే మనసుపెట్టి అందరితో చర్చించి త్వరితగతిన ప్రజలకు ఉపయోగంలోకి వచ్చే విధంగా ఈ నిర్మాణం జరిపిస్తారని ఆశిస్తున్నని మంచి పనులు చేసి మంచి పేరు తెచ్చుకోండి అన్నారు.

# నియోజకవర్గ బూత్ అబ్జర్వర్లతో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు సమీక్షా సమావేశం





నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి మార్చి 09: స్థానిక టిడిపి కార్యాలయం నందు నరసరావుపేట నియోజకవర్గ బూత్ అబ్జర్వర్లతో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోనిఆయా పోలింగ్ బూత్ల వారీగా పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం మరియు రాబోయే కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రతి బూత్ స్థాయిలో పార్టీ యంత్రాంగంనిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలతో మమేకమై వారి సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరుతున్నాయా లేదాఅనేఅంశంపై బూత్ అబ్జర్వర్లు ప్రత్యేక దృష్టి సారించాలని అయన కోరారు. అబ్జర్వర్లు, కార్యకర్తలు మరియు నాయకులు సమన్వయంతో పనిచేసి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. స్థానిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే అధికారులను మరియు పార్టీ శ్రేణులను ఆదేశించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, వివిధ మండలాల బూత్ అబ్జర్వర్లు మరియు నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పి.జి.ఆర్.ఎస్ కు 514 అర్జీలు





గుంటూరు : పెన్ పవర్ ప్రతినిధి మార్చి 09: జిల్లాలో పి.జి.ఆర్.ఎస్ కు మొత్తం 514 అర్జీలు అందాయి. అందులో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన పి.జి.ఆర్.ఎస్ కు 317, పోలీస్ సూపరింటెండెంట్ పి.జి.ఆర్.ఎస్ కు 112 అర్జీలు, గుంటూరు రెవిన్యూ డివిజన్ పరిధిలో 3 అర్జీలు, తెనాలి రెవిన్యూ డివిజన్ పరిధిలో 8 అర్జీలు, గుంటూరు నగర పాలక సంస్థకు 55, మిగిలిన మున్సిపాలిటీల పరిధిలో 5 అర్జీలు అందాయి. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలితో కలిసి సోమవారం ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) ను నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పి.జి.ఆర్.ఎస్ లో అందిన ప్రతి అర్జీని పక్కాగా పరిష్కారం చేయాలన్నారు. పి.జి.ఆర్.ఎస్ ప్రాధాన్యత గుర్తించక జాప్యం చేయడం, అలసత్వం ఉండరాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ గంగ రాజు, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి. విజయ లక్ష్మి, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ,

ఉద్యాన శాఖ ఉప సంచాలకులు రవీంద్ర బాబు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి, జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.దుర్గా భాయి, జిల్లా విద్యా శాఖ అధికారి డా.షేక్ సలీం భాషా తదితరులు పాల్గొన్నారు.

## జి రామ్ జి - గ్రామీణాభివృద్ధికి నూతన సంకల్పం




గుంటూరు : పెన్ పవర్ ప్రతినిధి మార్చి 09: జి రామ్ జి – గ్రామీణాభివృద్ధికి నూతన సంకల్పం అని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ అన్నారు. వికసిత్ భారత్ – జి రామ్ జి పోస్టర్ ను సోమవారం ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధికి నూతన సంకల్పం, ఉపాధికి కొత్త హామీగా జి రామ్ జి నిలుస్తుందన్నారు. 125 రోజుల ఉపాధికి హామీ ఇస్తుందన్నారు. సమయానికి కూలీ చెల్లింపు, ఆలస్య చెల్లింపులకు పరిహారం వంటి అంశాలను ఇందులో చేర్చడం జరిగిందని తెలిపారు.

## గిరిజన గురుకుల పాఠశాలలో పరీక్ష ప్యాడ్లు మరియు జామెంట్రీ బాక్స్ లు అందజేత



జగ్గయ్యపేటపెన్ పవర్ ప్రతినిధి మార్చి 09: ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు బాణావత్ చక్రి నాయక్ జనరల్ సెక్రెటరీ రాంబాబు ఆదేశాల మేరకు ఈరోజు జగ్గయ్యపేట గిరిజన గురుకుల పాఠశాలలో 42 మంది విద్యార్థులకు ఈరోజు పరీక్ష ప్యాడ్ లు మరియు జామెంట్రీ బాక్సులు అందజేయడం జరిగినది.

# పరిశుభ్ర పట్టణం లక్ష్యంగా హోం కంపోస్ట్ బిన్ల పంపిణీ

### మెప్మా ఆర్పీలకు బిన్లు అందజేసిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి మార్చి 09: నరసరావుపేట మున్సిపల్ గెస్ట్ హౌస్లో మెప్మా ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో మెప్మా ఆర్పీలకు హోం కంపోస్ట్ బిన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు హాజరై బిన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటి వద్దే తడి చెత్తను కంపోస్ట్గా మార్చడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు పట్టణాలలో చెత్త సమస్యను తగ్గించవచ్చని అయన తెలిపారు. ప్రతి ఇంటిలో హోం కంపోస్టింగ్ విధానాన్ని ప్రోత్సహించడం ద్వారా పరిశుభ్రమైన పట్టణాన్ని నిర్మించుకోవచ్చని అయన అన్నారు. అనంతరం మెప్మా ఆర్పీలకు హోం కంపోస్ట్ బిన్లను పంపిణీ చేసి, వాటి వినియోగం పై ప్రజలకు అవగాహన కల్పించాలని అయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా... గురజాల ఎమ్మెల్యే యరపతినేని

### అదనపు తరగతుల నిర్మాణ విషయంపై ఉన్నత అధికారితో మాట్లాడుతున్న గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



రెంటచింతల పెన్ పవర్ ప్రతినిధి మార్చి 09: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఆయన తన స్వగ్రామమైన మంచికల్లు గ్రామంలో ఎమ్మెల్యే యరపతినేని పర్యటించారు. ఈ సందర్భంగా జడ్పీ హైస్కూల్ హెచ్ఎం సిలార్ అహమ్మద్ ఉపాధ్యాయులు, విద్యార్థినిలతో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావును కలిశారు. పాఠశాలలో రానున్న విద్యాసంవత్సరం నుంచి 10 వ తరగతి మొదలవుతుందని అందుకు అనుగుణంగా అదనపు తరగతుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందచేశారు. వెంటనే ఎమ్మెల్యే యరపతినేని ఉన్నత అధికారితో మాట్లాడుతూ మంచికల్లు జడ్పీలో అదనపు తరగతుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థినలతో మాట్లాడుతూ క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నతస్థాయికి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ ఎం సి చైర్మన్ జానికి, ఉపాధ్యాయులు శారద, ఆంజనేయులు నాయక్, వెంకటేశ్వర్లు, సుభాషిణి, అహ్మద్ జానీ, నిరోషా, మాధవరావు, రాంప్రసాద్ తదితరులున్నారు.

# ఐదుగురికి కారుణ్య నియామక పత్రాలు అందజేసిన కలెక్టర్





గుంటూరు: పెన్ పవర్ ప్రతినిధి మార్చి 09:జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సోమవారం ఐదుగురికి కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాలు అందజేస్తూ ఉద్యోగ విధులను నిబద్ధతతో నిర్వర్తించాలని అన్నారు. ప్రజలకు సంతృప్తికరమైన సేవలు అందించడం ద్వారానే ఉద్యోగ విధులకు సంతృప్తి లభిస్తుందని చెప్పారు. నియామక పత్రాలు పొందిన వారిలో వేమూరి రాజా, పగిడిపల్లి కిషోర్ కుమార్, కూచిపూడి ప్రవీణ, నుసం నవీన, ఉండవల్లి వెంకటేష్ ఉన్నారు. వేమూరు రాజాకు, కిషోర్ కుమార్ కు పోలీస్ శాఖలో జూనియర్ సహాయకులుగాను,హాహాకూచిపూడి ప్రవీణకు, నవీనకు రెవిన్యూ శాఖలో జూనియర్ సహాయకులుగాను, హావెంకటేష్ కు స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ లోను టైపిస్ట్ గా నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి ఉన్నారు.

# పౌష్టికాహారం పంపిణీ - పి--ఫోర్ కు కర్లపాటి ట్రస్ట్ మద్దతు



జగ్గయ్యపేట పెన్ పవర్ ప్రతినిధి మార్చి 09 కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పి--ఫోర్ కార్యక్రమం లో భాగంగా రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులు, నిరుపేద వయోవృద్ధులకు సోమవారం పౌష్టికాహారం పంపిణీ చేశారు. సుమారు రూ.10 వేల విలువైన పౌష్టికాహారాన్ని ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో విశ్రాంత వైద్య నిపుణులు డా. ఎన్. అనిల్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమం స్వామి రామానంద సరస్వతి ఆశీస్సులతో నిర్వహించబడిందని ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ నిర్వహణ కమిటీ సభ్యులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. కర్లపాటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి--ఫోర్ కార్యక్రమానికి తమ ట్రస్ట్ కూడా భాగస్వామ్యం అవుతూ పౌష్టికాహార లోపం తగ్గించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి దేసు రామచంద్ర సహకరించగా శ్రేయస్సు సిబ్బంది లక్ష్మి, ట్రస్ట్ ప్రతినిధి రాయపూడి వెంకటేశ్వరావు, ట్రస్ట్ సిబ్బంది, పాల్గొన్నారు.

# పదోన్నతిపై వెళ్తున్న విఆర్వోలకు ఘనంగా వీడ్కోలు... తహసీల్దార్ మేరికనకం




రెంటచింతల పెన్ పవర్ ప్రతినిధి మార్చి 09: పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా పదోన్నతి కల్పిస్తూ బదిలీ చేయగా వివిధ గ్రామాలకు వెళ్తున్న విఆర్వోలను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికినట్లు తహసీల్దార్ మేరకనకం సోమవారం తెలిపారు. ఇప్పటి వరకు మండలంలోని రెంటచింతల, మిట్టగుడిపాడు, పశర్లపాడు గ్రామాలకు గ్రేడ్–11 విఆర్వోలుగా విధులు నిర్వహించిన పాశం నాసర్ రెడ్డి, ఎన్. కాశయ్య, తిక్కా లింగయ్యలకు గ్రేడ్–1 గా పదోన్నతి కల్పిస్తూ కలెక్టర్ ఉత్తర్వులను చేయడం జరిగిందన్నారు. మాచర్ల మండలం కొప్పునూరు గ్రామానికి పాశం నాసర్ రెడ్డి, కంభంపాడుకు తిక్కా లింగయ్య, రాజుపాలెం మండలం అచ్చులవారిపాలెం గ్రామానికి ఎన్. కాశయ్య లను బదిలీ చేయడం జరిగిందన్నారు.

# మహిళల కు సముచితమైన గౌరవం ఇవ్వాలి

## రవాణా శాఖ అధికారి శివ నాగేశ్వరరావు



నరసరావుపేట : పెన్ పవర్ ప్రతినిధి మార్చి 09: మహిళలకు సమూచితమైన గౌరవాన్ని ఇవ్వాలని రవాణా శాఖ అధికారి శివ నాగేశ్వరరావు అన్నారు... జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రహదారి భద్రతా కార్యాలయంలో సోమవారం మహిళా దినోత్సవం ఉద్దేశించి ఆయున మాట్లాడారు. సమాజంలో సమాన మహిళలకు సముచితమైన భద్రత కల్పించి మహిళల పట్ల వివక్షత విడనాడి ప్రతి మహిళ నిజజీవితంలో అక్కగా, చెల్లిగా, భార్యగా, తల్లిగా, మన జీవితాలకు బలమైన వ్యక్తి కాక మహిళ శక్తి గా మహిళలను గౌరవంగా గుర్తించాలన్నారుప్రతి మహిళ కు సమాజంలో గౌరవం కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడు పై ఉంది అన్నారు. మహిళల పట్ల మక్కువతో ప్రేమను గెలుచుకోవాలన్నారు.


నరసరావుపేట రవాణా శాఖలో వివిధ రంగాల్లో పనిచేస్తూ పలు సేవలను అందిస్తున్న ఇరువురి మహిళల పట్ల అంకితభావంతో రహదారి భద్రత కమిటీ సభ్యులు, రవాణా శాఖ సిబ్బంది, ముందుగా గౌరవంగా వారిని సన్మానించి, దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన వేదికపై మాట్లాడుతూ వివిధ రంగాల్లో జిల్లా రహదారి భద్రత కమిటీలు సభ్యులుగా కొనసాగుతున్న ఆర్ కనకదుర్గ పద్మజ లను, రవాణా శాఖ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గా పని చేస్తున్న శ్యామల లను సోమవారం గౌరవించి జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా వారిని సన్మానించడం సంతోషకరమని అన్నారు..కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ కార్యాలయ సూపర్నెంట్ సురేష్ మరియు కార్యాలయ సిబ్బంది రాజీవ్ విజయ్ లీల మోహన్ తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొని వారిని అభినందించారు..

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

## 131 అర్జీలను అందుకున్న జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా



పెన్ పవర్ ప్రతినిధి మార్చి 09: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించి ప్రజల సమస్యకు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్ల అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పలు మండలాల నుంచి రకరకాల సమస్యలతో అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ప్రజల నుంచి 131 అర్జీలను జిల్లా కలెక్టర్ స్పందించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అర్జీదారులతో మాట్లాడాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు....





# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

## 131 అర్జీలను అందుకున్న జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా





పెన్ పవర్ ప్రతినిధి మార్చి 09: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించి ప్రజల సమస్యకు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్ల అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పలు మండలాల నుంచి రకరకాల సమస్యలతో అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ప్రజల నుంచి 131 అర్జీలను జిల్లా కలెక్టర్ స్పందించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు.

అర్జీదారులతో మాట్లాడాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు....

# వివాహ విందులో డాక్టర్ గోపిరెడ్డి





నరసరావుపేట : నమస్తే పల్నాడు, మార్చి09 మండల పరిధిలోని రావిపాడు లో కొండా సైదులు రావు కుమార్తె సాయి శ్రీ, హర్షవర్ధన్ వివాహ ఆహ్వాన కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైఎస్ ఆర్ సి పి నాయకులు, అభిమానులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# వ్యవసాయ రంగంలో 'స్త్రీ శక్తి అమోఘం



నరసరావుపేట: పెన్ పవర్ ప్రతినిధి మార్చి 09: వ్యవసాయ రంగంలో మహిళలను ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వినూత్న పథకాలతో ఆర్థిక తోడ్పాటును అందిస్తున్నాయి. 'నమో డ్రోన్ దీదీ' ద్వారా మహిళలకు డ్రోన్ పైలట్లుగా శిక్షణ ఇస్తూనే, 'సబ్- మిషన్ ఆన్ అగ్రికల్చరల్ మెకనైజేషన్' ద్వారా యంత్రాల కొనుగోలుపై 50 నుంచి 80 శాతం వరకు సబ్సిడీ కల్పిస్తున్నాయి. వీటితో పాటు 'లఖ్తి దీదీ', 'మహిళా కిసాన్ యోజన' వంటి పథకాలు మహిళా రైతులకు ఆధునిక సాగు మెలకువలను నేర్పుతూ వారిని ఆర్థికంగా స్వతంత్రులను చేస్తున్నాయి....

# మంగళగిరి నియోజకవర్గం పెదవడ్లపూడిలో హైలెవల్ కెనాల్ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన మంత్రి లోకేష్.



మంగళగిరి, పెన్ పవర్ ప్రతినిధి మార్చి 09: మంగళగిరి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. మంగళగిరి మండలం పెద్దవడ్లపూడి గ్రామంలో హైలెవల్ కెనాల్ ఎత్తిపోతల పథకాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. రూ.14.88 కోట్ల వ్యయంతో నిర్మించిన హైలెవల్ కెనాల్ ఎత్తిపోతల పథకాన్ని రిబ్బన్ కట్ చేసి స్విచ్ ఆన్ చేసిన మంత్రి నారా లోకేష్

# చెత్త కుక్కలతో మగ్గిపోతున్న నరసరావుపేట

## ప్రజా సమస్యలే ఎజెండాగా గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమం!
## డైలాగులు లేని డ్రామా ఆర్టిస్ట్ ఎమ్మెల్యే అరవింద్ బాబు !







నరసరావుపేట: పెన్ పవర్ ప్రతినిధి మార్చి 09: కనుమరుగైన శానిటేషన్! నెల మామూళ్ల మత్తులో ఎమ్మెల్యే అరవింద బాబు పాలన! ఎమ్మెల్యే అరవింద్ బాబు దెబ్బకు అధికారులు ! ఇన్చార్జిల పాలనలో అభివృద్ధికి ఆమడ దూరంలో నరసరావుపేట....! శానిటేషన్ సిబ్బందిని కూడా లికూడా వదిలిపెట్టని. ఎమ్మెల్యే అరవిందబాబు.... పట్టణ పరిధిలోని 25వ వార్డు... పెద్ద చెరువులో... గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమాన్ని చిలకలూరిపేట నియోజకవర్గ పరిశీలకులు శ్చిట్టా విజయభాస్కర్ రెడ్డి తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి..

మీడియాతో మాట్లాడుతూ.....

ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలే ఏజెండాగా "గుడ్ మార్నింగ్ " నరసరావుపేట కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు

కార్యక్రమంలో భాగంగా స్థానిక 25వ వార్డు పెద్ద చెరువులో పర్యటించారు

వార్డులో ఎక్కడ చూసిన శానిటేషన్ సజావుగా జరగటం లేదని ఎక్కడా వేసిన గొంగళి అక్కడనే అన్న సామెతగా...ప్రజల మనుగుడ కాపాడే మంచినీళ్లు అందటం లేదని గతంలో ఉదయం 5 గంటల నుంచి 5:30 వరకు కరెంటు తీసేసి అపార్ట్మెంట్లు ,కమర్షియల్ కాంప్లెక్స్ లకు నేటి సరఫరా ఆపేసి పేద వర్గాలకు మంచినీళ్లు అందే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు...

ప్రస్తుతం ఈ ప్రభుత్వంలో ఈ సిస్టం తీసేసినందువల్ల కమర్షియల్ కాంప్లెక్స్కు చెందిన వారు ఆ సమయంలో మోటార్లు ఆన్ చేసుకొని నీరు పట్టుకుంటున్నందువలన ,పేద వర్గాలకు మంచినీళ్లు అందటం లేదని సమాచారం ఉంది అన్నారు

పేద వర్గాలకు మంచినీళ్లు అందే విధంగా తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజా సమస్యల వైపు మరొక అడుగు వేసి తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి అన్నారు.

నియోజకవర్గం యావత్తు ఇన్చార్జిల పాలనలో కొనసాగుతుందని ఎక్కడా శానిటేషన్ సజావుగా కనబడటం లేదని ,ఎమ్మెల్యే అరవింద్ బాబు ఎక్కడ ఒక చోట చీపిరి పట్టుకొని ఫోటో సెషన్ చేస్తున్నాడని, ఫోటో శానిటేషన్ తప్ప రియల్ శానిటేషన్ ఎక్కడా లేదని ఎద్దే వచ్చేస్తారు

ఇంటింటి నుంచి చెత్త సేకరించాల్సిన రోజులు పోయి వారానికి ఒకసారి కూడా తడి చెత్త పొడి చెత్త సేకరించేవారు కనుమరుగయ్యారన్నారు.

వారం రోజులపాటు శానిటేషన్ సిబ్బంది రాకపోవడంతో నరసరావుపేటలో దాన కూడలిలో తడి చెత్త కుళ్ళిపోయి దుర్వాసన వెదజల్లుతుంది అన్నారు..

స్థానిక ప్రజలు కుండిన చెత్త తోసహజీవనం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని శానిటేషన సిబ్బందిని ప్రజలు గుర్తుకు చేసుకుంటున్నారు అన్నారు

అధికార పార్టీ ఎమ్మెల్యే అరవింద్ బాబు మాట అధికారులు ఎవరూ వినే పరిస్థితి లేదని అసెంబ్లీలో ఆయనే ఈ విషయాన్ని స్వయంగా చెప్పుకొని బాధపడటం జరిగిందని గుర్తు చేశారు

ఎమ్మెల్యే అరవింద బాబు ప్రతి అధికారి నీ నెల మామూళ్ళు ఇవ్వాలని వేధిస్తున్నాడని, ఇతని వేధింపులతోనే అధికారులు ఎవరూ శాశ్వతంగా ఉండకుండా వెళ్లిపోతున్నారని, డ్రగ్ ఇన్స్పెక్టర్ ను నెలకు మూడు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని, ఎలక్ట్రిసిటీ అధికారులు నెలకు రెండు లక్షలు, మున్సిపాలిటీ అధికారులు లక్ష రూపాయలు ,టౌన్ ప్లానింగ్ అధికారిని నెలకు 50,000 రూపాయలు ఇవ్వాలని, సిటిఓ అధికారులను నెలకు రెండు లక్షల చొప్పున ఇవ్వాలని వేధింపులకు గురి చేస్తున్నారని, అందువల్లనే అధికారులు ఎవరూ ఇక్కడ పనిచేయడానికి సుముఖంగా లేరని, ఎమ్మెల్యే అరవింద బాబు పాలన పట్టించుకోకుండా మామూళ్ల మత్తులో జోగుతున్నాడని తీవ్రమైన విమర్శలు చేశారు.

నియోజకవర్గంలోఎక్కడా కొత్త పెన్షన్లు ఊసే లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది అన్నారు

డ్వాక్రా గ్రూపుల్లో జరిగిన అవినీతి విచారణ సజావుగా కొనసాగడం లేదని, డ్వాక్రా కేసులో 8 మందిపై కేసులు పెట్టారని ,అరెస్టులు జరిగాయని, కానీ ఇంకా విచారణ పూర్తి స్థాయిలో ప్రారంభం కాలేదని అధికారులు చెబుతున్నారని ,ఈ విచారణ త్వరగా పూర్తి చేయాలని, ఈ కేసు వల్ల కొత్తగా డ్వాక్రా గ్రూపుల్లో డబ్బులు కట్టిన వారికి బ్యాంకులు రుణాలు మంజూరు చేయడం లేదని విచారణను త్వరితగతిన ముగించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

మామూళ్ల మత్తులో కక్కుర్తి పడుతున్నారని, నైట్ స్లీపింగ్ వారిని కూడా మామూళ్ల కోసం వదిలిపెట్టడం లేదని ,ఇది మంచి పద్ధతి కాదని

స్థానిక 25 వ వార్డు కలెక్టర్ నివాసం ఉండే ప్రాంతమని, ఈ ప్రాంతంలోనే సానిటేషన్ సక్రమంగా లేదని, మంచినీటి సరఫరా సక్రమంగా అందడం లేదని తక్షణమే కలెక్టర్ దృష్టి పెట్టి పట్టణంలో శానిటేషన్ పై చర్యలు తీసుకొని మంచినీళు అందరికీ అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలకలూరిపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు చిట్టా విజయ భాస్కర్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు......

# మహానాడు ముంపు నివారణ రక్షణ గోడ(రిటైనింగ్ వాల్) నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి నారా లోకేష్.

మంగళగిరి, పెన్ పవర్ ప్రతినిధి మార్చి 09: మంత్రి నారా లోకేష్ కు ఘనస్వాగతం పలికిన టీడీపీ నాయకులు,కార్యకర్తలు, స్థానిక ప్రజలు. ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కలను నెరవేర్చే దిశగా ముందడుగు. ప్రతి ఏటా కృష్ణా నదికి వరదలు వచ్చి, ఉధృతి 5 లక్షల క్యూసెక్కులు దాటితే. ఇక్కడి తీరప్రాంత ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ గడిపే పరిస్థితికి శాశ్వత పరిష్కారం చూపిస్తున్న స్థానిక ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేష్. అందరూ ప్రజాప్రతినిధులు లాగా కాకుండా ఎన్నికల ముందు యువగళం పాదయాత్ర రచ్చబండ కార్యక్రమంలో ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీని అమలులోకి తీసుకువచ్చి చూపిస్తున్న మా నాయకుడు నారా లోకేష్ కి ఋణపడి ఉంటామని భావోద్వేగాలు వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు. రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూ.294.20 కోట్ల వ్యయంతో జలవనరుల శాఖ ఆధ్వర్యంలో వచ్చే కృష్ణా పుష్కరాల నాటికి రక్షణ గోడ నిర్మాణం పూర్తి చేసే విధంగా లక్ష్యాన్ని నిర్దేశించనట్లు సమాచారం.

# మంగళగిరి ఎయిమ్స్ లో డయేరియా కలకలం.



మంగళగిరి, పెన్ పవర్ ప్రతినిధి మార్చి 09: మంగళగిరి ఎయిమ్స్లో డయేరియా కలకలం రేపింధి. 25 మంది వసతిగృహ విద్యార్థులు, సిబ్బందికి అస్వస్థత. 3 రోజులుగా వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురైన విద్యార్థులు. 25 మంది విద్యార్థులకు ఎయిమ్స్లోని ప్రత్యేక వార్డులో కొనసాగుతున్న చికిత్స. డయేరియాకు నీటి కాలుష్యమే కారణమా అన్న కోణంలో విచారణ చేస్తున్న అధికారులు. నీరు ఎక్కడ కలుషితమైందో పరిశీలిస్తున్న ఎయిమ్స్ అధికారులు. వసతిగృహం, కుళాయిల నుంచి సుమారు 40 నమూనాలు సేకరణ.

# కేడర్ లో నిర్లిప్తత

**తిరుపతి, మార్చి 8, పెన్ పవర్:** కూటమిలోని ప్రధాన పక్షమైన తెలుగుదేశం పార్టీలో క్రమ శిక్షణ అనేది నేడు కనిపించడం లేదు. గతంలో మాదిరిగా ఆ పార్టీ నేతలు ఉండటం లేదన్నది అందరికీ అర్థమయింది. పాత నీరు పోయి కొత్త నీరు వచ్చి చేరడంతోనే ఈ పరిస్థితులు ఏర్పడ్డాయని పలువురు సీనియర్ నేతలు సయితం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టిక్కెట్లను ఖరారు చేసే సమయంలోనే తగిన జాగ్రత్తలు తీసుకుని ఉంటే ఇప్పుడు ఈ ఇబ్బందులు తప్పేవి కదా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకటి కాదు..రెండు కాదు.. అనేక నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు ఇటువంటి పరిస్థితుల్లోనే ఉన్నారు. కానీ ఎవరిపైనా చర్యలు లేవు. అలాగే ఎవరిని పిలిచి గట్టిగా మందలించిన పాపాన పోలేదని పార్టీ కార్యకర్తలే సోషల్ మీడియాలో వ్యాఖ్యానిస్తున్నారు.తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ నజీర్ అహ్మద్ వంటి వారిపై అనేక ఆరోపణలు వచ్చాయి. వీరంతా కొత్త వారేనని గుర్తు చేస్తున్నారు. కొత్తగా ఎమ్మెల్యేలు టిక్కెట్లను పొంది గెలిచిన వారు మాత్రమే ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొంటున్నారని, సీనియర్ నేతలు అందరూ వివాదాలకు దూరంగా ఉంటున్నారని చెబుతున్నారు. అలాంటి వారికి వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వకపోవచ్చు. కానీ ఈ మూడేళ్లలో పార్టీకి జరిగే డ్యామేజీ సంగతేంటని పలువురు తెలుగుదేశం పార్టీ అభిమానులు సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు.మరొకవైపు పార్టీ క్యాడర్ నుంచి కూడా పలు ప్రశ్నలు సోషల్ మీడియా వేదికగా వినిపిస్తున్నాయి. పార్టీ ని పట్టించుకుంటారా లేదా లోకేశ్, చంద్రబాబు నాయుడు ఇలాంటి వి పదే పదే రీపీట్ అవటానికి కారణం మీరే నంటూ వేలు చూపుతున్నారు. ఈ రెండేళ్లలో చంద్రబాబు, లోకేశ్ లు కష్టపడి ఎన్ని కంపెనీలు ఆంధ్రప్రదేశ్ కు తెచ్చినప్పటికీ, ఉద్యోగాలను కల్పించినప్పటికీ, రోడ్లు ఎంత అభివృద్ధి చేసిన కూడా లోపం ఎక్కడ ఉంది.? కమ్యూనికేషన్ వ్యవస్థ బాగా లేదని వారు నిలదీస్తున్నారు. ఐఏఎస్, ఐపీఎస్ లు ఓట్లు వేయించరు,వాళ్ళ మాటలు విని మోసపోకండి ద మళ్ళీ మళ్ళీ అంటూ పోస్టులు పెడుతున్నారు. గ్రూప్ రాజకీయాలని కట్టడి చేయాలని, పార్టీ కోసం కొంత సమయం కేటాయించాలని కోరుతున్నారు. అలాగే టీడీపీ సోషల్ మీడియా కూడా పెద్దగా యాక్టివ్ గా లేదని, దానికి గ్లూకోజ్ ఇచ్చే ప్రయత్నం చేయాలని కోరుతున్నారు. సోషల్ మీడియా వారియర్స్ తో ఒక ఫోటో దిగేతే వారు యాక్టివ్ అవుతారని లోకేశ్, చంద్రబాబునును కోరుతున్నారు. మరి చంద్రబాబు, లోకేశ్ ఏ రకంగా స్పందిస్తారన్నది చూడాలి.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## భూజాన వేసుకొని నడిపించిన బొత్స

**విజయవాడ, మార్చి 8, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రస్తుతం వైఎస్ఆర్‌సీపీ పరిస్థితి విచిత్రంగా మారింది. పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఒకవైపు, సీనియర్ నేత బొత్స సత్యనారాయణ మరో వైపు అన్నట్టుగా వ్యవహారం సాగుతోంది. ముఖ్యంగా అసెంబ్లీ సమావేశాల సమయంలో జగన్ అనుసరిస్తున్న తీరు సొంత పార్టీ క్యాడర్‌లోనే తీవ్ర అసహనానికి దారితీస్తోంది. రాష్ట్రంలో కీలకమైన చర్చలు జరుగుతున్నప్పుడు, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన సమయంలో జగన్ రెడ్డి ఏపీలో ఉండకుండా బెంగళూరు ప్యాలెస్‌కే పరిమితం కావడం ఆయన పలాయన వాదానికి నిదర్శనమని సొంత పార్టీ వారే తేల్చేస్తున్నారు.అధినేత లేని లోటును భర్తీ చేస్తూ, మండలిలో ప్రభుత్వాన్ని ఢీకొట్టడంలో బొత్స సత్యనారాయణ అసలైన 'ఫైటర్'అనిపించుకున్నారు. అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చేరినప్పటికీ, కోలుకున్న వెంటనే నేరుగా సభకు వచ్చి అధికార పక్షంపై విరుచుకుపడటం బొత్సలోని రాజకీయ పట్టుదలను చాటిచెబుతోంది. ఒకవైపు వయసు, మరోవైపు అనారోగ్యం ఉన్నా సరే.. బాధ్యత గల ప్రతిపక్ష నేతగా ఆయన చూపుతున్న చొరవ ఇప్పుడు వైఎస్ఆర్‌సీపీ శ్రేణుల్లో హాట్ టాపిక్ అయింది. అధినేత రారు.. సీనియర్ నేత అస్వస్థతలోనూ పోరాడుతున్నారు అనే చర్చ క్యాడర్‌లో బలంగా వినిపిస్తోంది.అసెంబ్లీకి వెళ్లడం ఇష్టం లేక, కూటమి సర్కార్ అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేకనో జగన్ రెడ్డి బెంగళూరుకు వెళ్లిపోవడం ఆయన రాజకీయ చేతకానితనాన్ని' సూచిస్తోంది. ప్రతిపక్ష నేతగా ఉండాల్సిన కనీస బాధ్యతను కూడా గాలికొదిలేసి, సోషల్ మీడియా పోస్టులకే పరిమితం కావడం కార్యకర్తలను నిరాశకు గురి చేస్తోంది. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం దెబ్బలు తింటున్న వారు, కేసులపాలవుతున్న వారు.. తమ నాయకుడు ఇలా పారిపోతుంటే ఎవరి కోసం పోరాడాలని ప్రశ్నించుకుంటున్నారు. జగన్ లోపించిన ధైర్యం, బొత్సలో స్పష్టంగా కనిపిస్తుండటంతో నాయకత్వ మార్పు గురించిన అంతర్గత చర్చలు మొదలయ్యాయి.రాజకీయాల్లో ఓటమి సహజం, కానీ ఓటమి తర్వాత మైదానం విడిచి పారిపోవడం నాయకత్వ లక్షణం అనిపించుకోదు. జగన్ రెడ్డి ఒకవైపు బెంగళూరులో విశ్రాంతి తీసుకుంటుంటే, బొత్స సత్యనారాయణ ఆసుపత్రి బెడ్ నుంచి వచ్చి సభలో గర్జిస్తున్నారు. ఈ పరిణామాలు వైఎస్ఆర్‌సీపీలో జగన్ పట్టు కోల్పోతున్నారనే సంకేతాలను ఇస్తున్నాయి. పార్టీ ఉనికిని కాపాడటానికి ఒక సీనియర్ నేత ప్రాణాలకు తెగించి పోరాడుతుంటే, వారసత్వంగా వచ్చిన అధికారాన్ని కాపాడుకోలేక జగన్ చేస్తున్న పలాయన ప్రదర్శన పార్టీని పాతాళానికి తొక్కేసే ప్రమాదం ఉంది.

## తెరపైకి బీసీ రిజర్వేషన్ అంశం

**విజయవాడ, మార్చి 9, పెన్ పవర్:** కర్ణుడు పెళ్ళికి సవాలక్ష కారణాలు అన్నట్టు మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ ఓడిపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనేది దారుణంగా దెబ్బతీసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని. దశాబ్దాల చరిత్ర కలిగిన ఆంధ్రప్రదేశ్లో పట్టాదారు పాసుపుస్తకాలపై ముఖ్యమంత్రి ఫోటో వేసుకోవడం ఎప్పుడూ లేదు. కానీ తొలిసారిగా జగన్మోహన్ రెడ్డి ఫోటో వేయడంతో ప్రజల్లో ఒక రకమైన అభద్రతాభావం ఏర్పడింది. దానిని హైలెట్ చేసుకుంటూ ముందుకు సాగింది కూటమి. ప్రజల్లో బలమైన చర్చ జరిగేందుకు పెద్ద ఎత్తున ప్రచారం నడిచింది. ప్రజల్లోకి ఆ అంశం బలంగా వెళ్లడం.. బాహాటంగా వ్యతిరేకించడంతో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దారుణ ఓటమి ఎదురైంది. ముఖ్యంగా తటస్తులు, ఏ పార్టీతో సంబంధం లేని వారు కూడా ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను దారుణంగా వ్యతిరేకించారు. జగన్మోహన్ రెడ్డి పై ఉన్న భయంతో కూటమి పార్టీలకు ఓటు వేశారు.అయితే ఇప్పుడు సీన్ మారింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలోకి వచ్చింది. గతంలో కూటమి పట్టుకున్న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ మాదిరిగా.. కూటమి ప్రభుత్వ వైఫల్యాన్ని పట్టుకోవాలని చూస్తోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ కూటమి పట్టు చిక్కడం లేదు. దీంతో ఎంతవరకు కాపు రాజకీయం, అంబటి రాంబాబు లాంటి వారిపై కేసులతో ఇబ్బంది పెడుతున్నారని.. వైసీపీ నేతలను అరెస్టు చేస్తున్నారని.. రెడ్బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారు. ప్రజల్లోకి వెళ్లే బలమైన ఆయుధాన్ని మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టుకోలేకపోతోంది. ఇది నిజంగా ఆ పార్టీకి లోటు. అయితే అధికారపక్షంగా ఉన్న కూటమి ఎన్నికలకు అవసరమైన ప్రచార అస్త్రాలను ఇప్పటికే సంపాదించుకుంది. వాటితోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయాలని చూస్తోంది.టీటీడీ లడ్డు తయారీకి సంబంధించి నెయ్యి కల్తీ వ్యవహారం.. వచ్చే ఎన్నికల వరకు సజీవంగా ఉంచేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో నెయ్యి కల్తీ జరిపారు అన్నది ప్రత్యేక దర్యాప్తు బృందం తేల్చింది. కానీ ఎంతవరకు ప్రభుత్వ పెద్దలు చెప్పినట్టు జంతు కొవ్వు కలపలేదు కదా అని ప్రశ్నిస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ పామాయిల్ తో కూడిన రసాయనాలతో నెయ్యి తయారు చేశారని.. అసలు పాలతో తయారుచేసిన నెయ్యి కాదని సిట్ తేల్చింది. ఎంతవరకు జంతు కొవ్వు అన్న ఆరోపణ చేశారు కాబట్టి.. అందులో కలపలేదని సిట్ తేల్చింది కాబట్టి తామేదో బయటపడ్డామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. కానీ వైసీపీ హయాంలో తప్పు జరిగిందని మెజారిటీ ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారు. అందుకే ఈ అంశాన్ని సజీవంగా ఉంచాలని భావిస్తోంది కూటమి. వచ్చే ఎన్నికల్లో ఇదొక ప్రచార అస్త్రంగా మారుతుందని భావిస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని హిందుత్వవాదంతో వచ్చే ఎన్నికల్లో దెబ్బతీయాలని చూస్తోంది కూటమి. అందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసుకుంటుంది. ప్రస్తుతం వివిధ పీఠాధిపతులు, హిందూ మతానికి చెందిన పెద్దలు మీడియా ముందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పై వ్యతిరేక ప్రచారం చేస్తున్నారు. ఏకంగా చిన్న జీయర్ స్వామి లాంటివారు అమరావతిని మార్చాలని కొందరు ప్రయత్నించారని.. భగవంతుడే కాపాడుకున్నాడంటూ వ్యాఖ్యానించారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. హిందుత్వవాదం ఎక్కడ వినిపిస్తే అక్కడ బిజెపి అనుబంధ సంస్థలు వాలిపోతాయి. ఇప్పుడు కేంద్రంలో బిజెపి నేతృత్వంలో ప్రభుత్వం పవర్ఫుల్ గా ఉంది. కచ్చితంగా వచ్చే ఎన్నికల నాటికి హిందుత్వవాదం అనేది ఏపీలో కచ్చితంగా ప్రభావం చూపుతుంది.మరోవైపు బీసీ రిజర్వేషన్ల అంశం అనేది కూటమికి ఒక ప్రచార అస్త్రంగా మారనుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో 32 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసి ప్రజల్లోకి బలంగా వెళ్లనుంది కూటమి. 2021లో వైసీపీ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. అప్పుడు బీసీ రిజర్వేషన్లు అమలు చేసే అవకాశం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చిక్కింది. కానీ ఆ పని చేయలేదు. పైగా బీసీ వాదంతో ముందుకెళ్లిన జగన్మోహన్ రెడ్డిని దారుణంగా ఓడించారు బీసీలు. ఇప్పుడు రిజర్వేషన్లు ఖరారు చేయడం ద్వారా బీసీలను శాశ్వతంగా తనవైపు ఉంచుకోవాలని కూటమి బావిస్తోంది. మరోవైపు మద్యం కుంభకోణం కేసును సైతం చివరి వరకు తీసుకెళ్లేందుకు కూటమి నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు సగం మాత్రమే దర్యాప్తు జరిగిందని స్వయంగా సీఎం చంద్రబాబు ప్రకటించారు. తద్వారా ఇదో ఎన్నికల అస్త్రంగా మారనుంది. ప్రతిపక్షానికి అవసరమైన ఎన్నికల అస్త్రాలు సమకూరుతాయి. కానీ ఏపీలో మాత్రం అందుకు విరుద్ధంగా అధికార పక్షానికి చిక్కడం విశేషం.

## స్ట్రైయిట్ ఆఫ్ హార్ముజ్ మూసివేత..

## భారంగా మారుతున్న ఆయిల్

**న్యూఢిల్లీ, మార్చి 9, పెన్ పవర్:** ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం రోజు రోజుకూ తీవ్రం అవుతోంది. అందరూ ఊహించినట్లుగానే యుద్ధం ప్రారంభం అయిన వెంటనే ఇరాన్ ఆర్మూజ్ జలసంధి మూసివేసింది. ఇక యుద్ధం ప్రారంభమైన తర్వాత ఎవరూ ఊహించని విధంగా ఇరాన్ గల్ఫ్ దేశాలపై దాడి చేపట్టింది. ఈ పరిణామాలు ఆయిల్ సంక్షోభానికి దారితీస్తున్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేస్తున్నాయి. షేర్ మార్కెట్లను కుంగదీస్తున్నాయి.ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ బలగాలు మోహరించిన ఈ సంకీర్ణ జలమార్గం ప్రపంచ చమురు రవాణాలో 20% భాగస్వామి. రోజుకు 20 మిలియన్ బ్యారెళ్లు, సంవత్సరానికి 500 బిలియన్ డాలర్ల విలువైన వాణిజ్యం ఆగిపోయింది. వెడల్పు కేవలం 32 కిమీతో పరిమితమైన సంధి ఇప్పుడు ప్రమాదకర ప్రాంతంగా మారింది.యుద్ధం తర్వాత ఇరాన్ గల్ఫ్ దేశాలపై దాడి చేసింది. మొదట ఖతార్‌ను టార్గెట్ చేసింది. ఆ దేశంలోని రాస్ లఫాన్ పారిశ్రామిక కేంద్రంపై ఇరాన్ క్షిపణి దాడి చేయడంతో ఖతార్ గ్యాస్, చమురు కార్ఖానాలను నిలిపివేసింది. ప్రపంచ ఎల్‌ఎన్‌జీ సరఫరాలో 20% ఈ దేశం బాధ్యత వహిస్తుంది. ఆసియా మార్కెట్‌లకు 82% ప్రభావం. దీంతో ఇంధన ధరలు ఐరోపాలో 54%, ఆసియాలో 39% ృపెరిగాయి.ఖతార్ నుంచి 42% ఇంధనం భారత్‌కు సరఫరా అవుతుంది. అయితే భారత్ 5 వారాల నిల్వలతో తాత్కాలిక ఊపిరి పీల్చుకుంటోంది. శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి పొరుగు దేశాలు తీవ్ర ఇబ్బందుల్లో పడుతున్నాయి. చైనాకు కూడా భారీ నష్టం. దీర్ఘకాలంలో ఇంధన ధరలు, దిగుమతి ఖర్చులు పెరిగి ఆర్థిక ఒత్తిడి తీవ్రమవుతుంది.సరుకు పడవలు, ఓడలు ఆగిపోవడంతో అంతర్జాతీయ వాణిజ్యం దెబ్బతింది. స్టాక్ మార్కెట్లలో క్షీణత, ఎనర్జీ రంగాల్లో అస్థిరత పెరిగాయి. ఇరాన్ వ్యూహం ప్రపంచ దేశాలను అమెరికా వ్యతిరేక ఒత్తిడికి దోహదపడుతోందిఈ సంక్షోభం ఆయిల్ ధరలను రెట్టింపు చేస్తూ ద్రవ్యోల్బణాన్ని రేకెత్తించవచ్చు. గల్ఫ్ మిత్రదేశాల ఉత్పత్తి పునరుద్ధరణకు వారాలు పట్టవచ్చు; ఇది పర్యటక, ఉత్పాదక రంగాలను ప్రభావితం చేస్తుంది. భారత్ వంటి దేశాలు వైవిధ్యీకరణ ప్రణాళికలను వేగవంతం చేయాలి.

# నిలిచిపోయిన రొయ్యల, చేపల కంటైనర్లు

**విశాఖపట్టణం, మార్చి 8, పెన్ పవర్:** యుద్ధ జ్వాలలు ఇప్పుడు తెలుగు రాష్ట్రాల రైతులకు ఆందోళన కలిగిస్తున్నాయి. మిడిల్ ఈస్ట్‌లో అమెరికా, ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు కేవలం పెట్రోల్ ధరలకే పరిమితం కాకుండా.. ఆంధ్రప్రదేశ్ ఆక్వా రంగాన్ని, తెలంగాణ పౌల్ట్రీ రంగాన్ని నిలువునా ముంచేస్తున్నాయి. గల్ఫ్, యూరప్ దేశాలకు వెళ్లాల్సిన సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు అమాంతం ఆగిపోయాయి. తాజా నివేదికల ప్రకారం.. సుమారు 300 మిలియన్ డాలర్ల విలువైన సీ ఫుడ్ కంటైనర్లు వివిధ పోర్టుల్లో నిలిచిపోయాయి. ఈ భారీ నష్టంలో దాదాపు 60 శాతం వాటా ఒక్క ఆంధ్రప్రదేశ్‌దే కావడం ఆందోళనకరం. విశాఖపట్నం, ముంబై పోర్టుల నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన రొయ్యలు, చేపల కంటైనర్లు కదలడం లేదు. ఎర్ర సముద్రం, స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్ మార్గాల్లో దాడుల భయంతో షిప్పింగ్ నిలిచిపోయిందిఒకవైపు ఎగుమతులు ఆగిపోతుంటే.. మరోవైపు షిప్పింగ్ కంపెనీలు చార్జీలను రెట్టింపు చేశాయి. ఒక్కో కంటైనర్‌పై 1500 నుండి 4000 డాలర్ల వరకు ఎమర్జెన్సీ సర్‌చార్జీలు వసూలు చేస్తున్నాయి. ముఖ్యంగా రొయ్యలు పాడవకుండా ఉంచే రిఫ్రిజిరేటెడ్ కంటైనర్ల అద్దెలు విపరీతంగా పెరిగిపోయాయి. "అమెరికా టారిఫ్‌ల దెబ్బ నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణంలో.. ఈ యుద్ధం మా వెన్ను విరిచింది" అని సీ ఫుడ్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ తెలిపింది. కోల్డ్ స్టోరేజీలు నిండిపోవడంతో, స్థానిక మార్కెట్‌లో వ్యాపారులు కొనుగోళ్లు నిలిపివేశారు. దీనివల్ల పల్లెల్లో రొయ్యల ధరలు దారుణంగా పడిపోయే ప్రమాదం కనిపిస్తోంది.యుద్ధం ప్రభావం కేవలం సముద్ర ఉత్పత్తులపైనే కాదు మన పౌల్ట్రీ రంగంపై కూడా తీవ్రంగా పడింది. హైదరాబాద్, నామక్కల్ ప్రాంతాల నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన గుడ్ల ఎగుమతులు నిలిచిపోయాయి. ఎగుమతులు ఆగడంతో స్థానిక మార్కెట్‌లో



గుడ్ల నిల్వలు పెరిగి, ధరలు పడిపోతున్నాయి. దీనివల్ల పౌల్ట్రీ రైతులకు రోజుకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతోంది. భారత హలాల్ మాంసం ఎగుమతుల్లో సగానికి పైగా వాటా గల్ఫ్ దేశాలదే. ఇప్పుడు ఇన్సూరెన్స్ రేట్లు పెరగడం, కంటైనర్లు ముంబై పోర్టులోనే ఆగిపోవడంతో వేలాది టన్నుల మాంసం పాడైపోయే పరిస్థితి ఏర్పడింది.పెట్రోల్ రేట్ల గురించి సామాన్యుడు భయపడుతుంటే.. అంతర్జాతీయ వాణిజ్య మార్గాలు మూసుకుపోవడంతో తెలుగు రైతు తన పెట్టుబడి ఎక్కడ సముద్రం పాలవుతుందోనని బిక్కుబిక్కుమంటున్నాడు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎగుమతిదారులకు, రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**అరటిపై ప్రభావం**

వెంకీ పెళ్లి సుబ్బి చావుకు వచ్చినట్లుంది అరటి రైతుల పరిస్థితి. ఎక్కడో అమెరికా ఇరాన్ పై దాడి చేసి యుద్ధం చేస్తుంటే ఆ ప్రభావం కర్నూలు జిల్లా అరటి రైతులకు తీవ్రంగా పడింది వారి పాలిట శాపంగా మారింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో రైతులు అరటి పంటలు భారీగా సాగు చేస్తున్నారు. నాలుగు నెలల క్రితం కన్ను ఒకటి వెయ్యి నుంచి 2000 ఉండే ది. అరటి కోసే కూలీలకు కూడా ఆ ధర సరిపోక రైతులు ఎక్కడపడితే అక్కడ పారవేశారు. ఇంకా కొన్ని అయితే పశువులకు మేతగా వేశారు. ఆ తర్వాత పుంజుకుని టన్ను అరటి 25 వేల వరకు వెళ్ళింది. ఇరాన్ పై అమెరికా దాడి చేయకముందు వరకు ఆ ధర పలికింది. ఖర్చులన్నీ కూడా కరెంటు రైతులకు ఎకరాలు రెండు లక్షలకు పైగా మిగిలేది. గల్ఫ్ యుద్ధంతో ఒక్కసారిగా పడిపోయింది . టన్ను అరటి ధర 10 వేలు కూడా రావడం లేదని, రెండు మూడు రోజుల వివాదిలోని 60 శాతం పైగా ధర పడిపోవడం తప్ప రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇరాన్ సహా గల్ఫ్ కంట్రీస్ కి యుద్ధం కారణంగా ఆ దేశాలకి అరటి ఎగుమతులు నిలిచిపోవడంతో ధర పతనమైనట్టు వ్యాపారులు రైతులు చెప్తున్నారు. ధర కోసం వేచి చూస్తే పొలంలోని అరటి మాగిపోయే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

# కిం కర్తవ్యం.. జగన్ అంతర్మథనం



**విజయవాడ, మార్చి 8, పెన్ పవర్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాజకీయ ప్రస్థానం ఇప్పుడు అత్యంత క్లిష్ట దశకు చేరుకుంది. అక్రమాస్తుల కేసులు, వివేకా హత్య కేసు విచారణ మరియు తాజా లిక్కర్ స్కామ్ పరిణామాలు ఆయనను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. విచారణ సంస్థలు దర్యాప్తును వేగవంతం చేయడంతో, జగన్ తన రాజకీయ భవిష్యత్తుపై తీవ్ర ఆందోళనలో ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.గత కొంతకాలంగా ఏపీ రాజకీయాలకు దూరంగా ఉంటున్న జగన్, బెంగళూరు ప్యాలెస్‌కే పరిమితమవ్వడం వెనుక పెద్ద వ్యూహమే ఉందని తెలుస్తోంది. అక్కడ ఆయన నిర్వహిస్తున్న రహస్య సమావేశాలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. పబ్లిక్ లైఫ్‌లో కనిపించకుండా, తెర వెనుక ఎవరిని కలుస్తున్నారు? ఎందుకు కలుస్తున్నారు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తనపై ఉన్న కేసుల తీవ్రతను తగ్గించుకోవడానికి ఢిల్లీ స్థాయిలో ప్రభావం చూపగల మధ్యవర్తుల ద్వారా ఆయన భారీగా లాబీయింగ్ నడుపుతున్నట్లు సమాచారం.చట్టపరమైన చిక్కుల నుంచి బయటపడేందుకు జగన్ ఎంతటి రాజకీయ రాజీకైనా సిద్ధపడుతున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. తన రక్షణ కోసం ఆయన పడుతున్న తాపత్రయం, క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్‌ను ఆందోళనకు గురిచేస్తోంది. పార్టీ పరిస్థితి గందరగోళంలో ఉన్న సమయంలో అధినేత వ్యక్తిగత కేసుల కోసం ప్రాకులాడటంపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఒకప్పుడు బలమైన నేతగా ముద్ర వేయించుకున్న జగన్, ఇప్పుడు ప్రత్యక్ష పోరాటం కంటే తెర వెనుక రాజకీయాలకే మొగ్గు చూపుతుండటంతో ఆయన ఇమేజ్ మసకబారుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.అవినీతి కేసులు, దర్యాప్తు సంస్థల ఉచ్చు.. వెరసి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాజకీయ భవిష్యత్తు ఇప్పుడు ఒక అగమ్యగోచర స్థితిలో పడిందనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఒకవైపు లిక్కర్ స్కామ్ సెగలు తాకుతుండటం, మరోవైపు వివేకా హత్య కేసు విచారణ కీలక దశకు చేరుకోవడం, వీటికి తోడు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న అక్రమాస్తుల కేసులు ఇప్పుడు కొలిక్కి వస్తుండటంతో జగన్ తీవ్ర ఆందోళనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ భయమే ఆయన్ని ఏపీ రాజకీయాలకు దూరం చేసి, బెంగళూరు ప్యాలెస్‌కే పరిమితమయ్యేలా చేస్తోందని తెలుస్తోంది.గత కొద్ది రోజులుగా జగన్ బెంగళూరు వేదికగా జరుపుతున్న రహస్య సమావేశాలు ఇప్పుడు పెద్ద ఎత్తున చర్చకు దారితీస్తున్నాయి. పబ్లిక్ లైఫ్ నుంచి అకస్మాత్తుగా మాయమై, అక్కడ ఎవరిని కలుస్తున్నారు? ఎందుకు కలుస్తున్నారు? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అధికారిక కార్యక్రమాలు లేకపోయినా, ఆయన అత్యంత రహస్యంగా కొందరు కీలక వ్యక్తులతో భేటీ అవుతున్నారని, తనపై ఉన్న కేసుల తీవ్రతను తగ్గించుకోవడానికి తెర వెనుక భారీ లాబీయింగ్ నడుపుతున్నారని సోషల్ మీడియాలో కథనాలు గుప్పుమంటున్నాయి. చట్టపరమైన చిక్కుల నుంచి తప్పించుకోవడానికి ఆయన చేయని ప్రయత్నం లేదని టాక్.ముఖ్యంగా ఢిల్లీ స్థాయిలో చక్రం తిప్పగల కొందరు మధ్యవర్తుల ద్వారా జగన్ రాయబారాలు నడుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. విచారణ సంస్థల నుంచి తనకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు, అవసరమైతే రాజకీయంగా ఎలాంటి రాజీకైనా ఆయన సిద్ధపడుతున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయన బెంగళూరు నుంచి నేరుగా కొన్ని రహస్య ప్రాంతాలకు వెళ్లి, కీలక నేతలతో టచ్‌లోకి వెళ్తున్నారనే వార్తలు వైఎస్ఆర్‌సీపీ క్యాడర్‌ను కూడా కలవరపెడుతున్నాయి. పార్టీ పరిస్థితి గాలిలో దీపంలా ఉంటే, అధినేత మాత్రం తన వ్యక్తిగత కేసుల రక్షణ కోసం ప్రాకులాడటం పట్ల వ్యతిరేకత వ్యక్తమవుతోంది.జగన్ చుట్టూ ఇప్పుడు కేసుల ఉచ్చు గట్టిగానే బిగుసుకుంటోంది. గతంలో ఎన్నడూ లేనంతగా ఆయనలో వణుకు కనిపిస్తోందని, అందుకే ప్రత్యక్ష పోరాటం కంటే తెర వెనుక రాజకీయాలకే ఆయన మొగ్గు చూపుతున్నారని సమాచారం. ఈ రహస్య ఆపరేషన్లు ఆయనకు ఎంతవరకు ఊరటనిస్తాయనేది పక్కన పెడితే, ఒక బలమైన నాయకుడిగా ప్రజల్లో ఉన్న ఇమేజ్ మాత్రం ఈ పలాయన వాదం వల్ల మసకబారుతోంది. మరి ఈ లాబీయింగ్ ఫలిస్తుందా లేక చట్టం తన పని తాను చేసుకుపోతుందా అన్నది రాబోయే రోజుల్లో తేలనుంది.

# మేము కెన్యా, ఉగాండాను మాత్రమే ఓడించాం.. భారత్ పై గెలవలేమన్న పాక్ మాజీ క్రికెటర్



**హైదరాబాద్ పెన్ పవర్:** 2026 టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో భారత్ ఘన విజయం సాధించిన తర్వాత దేశవ్యాప్తంగా సంబరాలు కొనసాగుతుండగా, పాకిస్తాన్‌లో మాత్రం ఈ గెలుపు తీవ్ర చర్చకు దారితీసింది. న్యూజిలాండ్‌పై 96 పరుగుల తేడాతో భారత్ గెలవడంపై పాకిస్తాన్ మాజీ క్రికెటర్ అహ్మద్ షెహ్జాద్ తమ దేశ క్రికెట్ వ్యవస్థపై తీవ్ర విమర్శలు గుప్పించారు. “హార్నా మానా హై” కార్యక్రమంలో మాట్లాడిన షెహ్జాద్.. భారత్ విజయానికి కారణం వారి బలమైన క్రికెట్ వ్యవస్థ.. టీమిండియాలో ప్రతిభతో పాటు సరైన సిస్టమ్ ఉండటంతో కొత్త ఆటగాళ్లు ముందుకు వస్తున్నారని చెప్పారు. కానీ పాకిస్తాన్‌లో ప్రతిభకు కొరత లేదు.. మా సిస్టమ్‌లోనే సమస్య ఉందన్నారు.

**భారత ఆటగాళ్లపై ప్రశంసలు:**

సంజూ శాంసన్, ఇషాన్ కిషన్ వంటి ఆటగాళ్లను అహ్మద్ షెహ్జాద్ ఉదాహరణగా చూపించాడు. టోర్నీలో పెద్దగా అవకాశాలు రాకపోయినా, వచ్చిన ఛాన్స్ ని వారు అద్భుతంగా ఉపయోగించుకున్నారని తెలిపాడు. శాంసన్ ఈ టోర్నీలో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ గా నిలవడం చాలా గొప్ప విషయం అన్నారు. అలాగే ఫైనల్లో ఒత్తిడిని జయించి అభిషేక్ శర్మ అద్భుతంగా ఆడాడని అతడు ప్రశంసించారు. కేవలం 21 బంతుల్లో 52 పరుగులు చేసి మ్యాచ్ స్వరూపన్నే మార్చేశాడని పేర్కొన్నాడు.

**పాక్ క్రికెట్‌పై వ్యంగ్యం:**

భారత్ జట్టు పెద్ద జట్లతో సిరీస్‌లు ఆడుతూ మెరుగవుతుంటే, పాకిస్తాన్ మాత్రం జింబాబ్వే, కెన్యా, ఉగాండా వంటి జట్లపై గెలిచినప్పుడే ఎక్కువగా సంబరాలు చేసుకుంటుందని అహ్మద్ షెహ్జాద్ విమర్శలు గుప్పించాడు. భారత్ 250 పరుగుల లక్ష్యంతో ఆడుతుంది, కానీ పాకిస్తాన్ అయితే 180 పరుగులు చేస్తే సరిపోతుందని భావించి బౌలర్లపై ఆధారపడుతుందని చెప్పుకొచ్చాడు. అంతేకాకుండా, న్యూజిలాండ్ చివర్లో అడ్డుకోకపోయింటే.. భారత్ స్కోరు 275 వరకు వెళ్లే ఛాన్స్ ఉండేదని తెలిపారు. పాకిస్తాన్‌కు ఒక ప్రత్యేక ర్యాంకింగ్ పెట్టాలి.. అందులో కేవలం కెన్యా, ఉగాండా, జింబాబ్వే లాంటి జట్లే ఉండాలంటూ మాజీ క్రికెటర్ అహ్మద్ షెహ్జాద్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.

# నీళ్లు తాగించాలి, బ్యాట్ అందివ్వడమే మా పని.. టీమ్ మేనేజ్మెంట్‌పై సిరాజ్ సెటైర్లు





**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా తరఫున ఆడే హైదరాబాద్ స్టార్ క్రికెటర్, పేసర్ మహమ్మద్ సిరాజ్ తన హాస్యంతో కూడిన సమాధానాలతో ఎప్పుడూ అభిమానులను ఆకట్టుకుంటుంటాడు. తాజాగా టీ20 వరల్డ్ కప్ 2026 విజేతల జట్టులో సభ్యుడైన సిరాజ్ ఇచ్చిన ఒక ఫన్నీ సమాధానం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఒక ఇంటర్వ్యూలో సిరాజ్‌ను జట్టు విజయంలో తనతో పాటు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ పాత్ర గురించి ప్రశ్నించారు. దీనికి సిరాజ్ సరదాగా స్పందిస్తూ నవ్వులు పూయించాడు.

**మా పని నీళ్లు పెట్టడం, బ్యాట్ అందివ్వడమే:**

ప్రెజెంటర్ మాట్లాడుతూ.. ప్లేయింగ్ ఎలెవెన్‌లో లేకపోవడం కొంత నిరాశ కలిగించవచ్చు కానీ మీ ఇద్దరి పాత్ర ఎంత ముఖ్యమని డీఎస్పీని అడిగాడు.. దీనికి సిరాజ్ సరదాగా స్పందిస్తూ.. మా పాత్ర చాలా పెద్దది.. బయట కూర్చుని ఆటగాళ్లకు వరుసగా నీళ్లు పెట్టడం, వారికి బ్యాట్లు అందజేయడం, నెట్స్ లో ప్రాక్టీస్ చేసే సమయంలో బౌలింగ్ చేయడమే మా పని అని చెప్పాడు. ఈ సమాధానం చెప్పిన వెంటనే సిరాజ్ కూడా నవ్వుకున్నాడు.

**ఈ విజయం టీమ్ క్రిడిట్ వల్లే:**

సిరాజ్ మాట్లాడుతూ.. ఈ విజయం మొత్తం క్రెడిట్ టీంకే చెందుతుందని చెప్పాడు. జట్టు ఏం నిర్ణయిస్తే అదే మంచిదని తాను నమ్ముతానని పేర్కొన్నాడు. నెట్‌లో బౌలింగ్ చేస్తాం.. టీమ్‌లో పాజిటివ్ వాతావరణం ఉంచుతాం.. ప్రతి ఆటగాడికి ఆడాలని ఉంటుంది.. కానీ టీమ్ కాంబినేషన్ కోసం బయట కూర్చోవాల్సి వస్తే, జట్టు ప్రయోజనం ఏమైనా చేస్తామన్నారు. ఇక్కడ వ్యక్తి కాదు, టీమ్ ముఖ్యమైంది అని తెలిపాడు.

**ఇది దేవుడి స్క్రిప్ట్:**

మరో ప్రశ్నకు సమాధానంగా సిరాజ్ మాట్లాడుతూ.. మొదట తాను జట్టులో లేకపోయినా తర్వాత అకస్మాత్తుగా పిలుపు వచ్చిందని చెప్పారు. ఇది దేవుడి స్క్రిప్ట్.. చివరకు మేము ఛాంపియన్స్ అయ్యామని సిరాజ్ అన్నారు.

# ఐపీఎల్ తర్వాత టీమిండియా షెడ్యూల్.. 2027 ప్రపంచకప్ వరకు ఫుల్ బిజీ




**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 వరల్డ్ కప్ 2026 గెలిచిన తర్వాత మరోసారి చరిత్ర సృష్టించిన భారత జట్టు ఇప్పుడు కొంత విరామం తీసుకోనుంది. స్వదేశంలో జరిగిన ఈ టోర్నీలో టైటిల్‌ను కాపాడుకున్న టీమిండియా వరుసగా మూడోసారి ట్రోఫీని కైవసం చేసుకుంది. అయితే ఇప్పుడు ప్లేయర్స్ అందరూ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (IPL) 2026 సీజన్‌పై నజర్ పెట్టారు. ఈ టోర్నీ మార్చి 28వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఐపీఎల్ ముగిసిన తర్వాత జూన్ నుంచి ఇండియన్ టీమ్ మళ్లీ అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లతో మళ్లీ బిజీ షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఇకపై టీమిండియా దృష్టి ప్రధానంగా 2027 వన్డే వరల్డ్ కప్ పై పడింది. దాంతో పాటు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (WTC) 2025--27 ఫైనల్ కి చేరుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది.

**అఫ్గానిస్తాన్‌తో తొలి సిరీస్:**

ఐపీఎల్ తర్వాత జూన్‌లో భారత్-- ఆఫ్ఘనిస్తాన్‌తో ఒక టెస్ట్-- మూడు వన్డేలు ఆడనుంది. ఆ తర్వాత ఇంగ్లాండ్, శ్రీలంక, బంగ్లాదేశ్ లాంటి జట్లతో వరుసగా సిరీస్‌లు కొనసాగుతాయి. భారత్‌కు 2026--27 కాలంలో కొన్ని కీలక టోర్నీలు ఉన్నాయి. ముఖ్యంగా న్యూజిలాండ్ టూర్, బోర్డర్-- గవాస్కర్ ట్రోఫీ (ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్) అనంతరం ఆసియా కప్ టోర్నమెంట్ కీలకంగా మారనుంది.

**టీమిండియా షెడ్యూల్:**

**భారత్ లో ఆఫ్ఘనిస్తాన్ టూర్**
మ్యాచ్‌లు: 1 టెస్ట్, 3 వన్డేలు
తేదీలు: జూన్ 6 -- జూన్ 20, 2026
వేదిక: భారత్

**ఇంగ్లాండ్ లో భారత్ పర్యటన:**
మ్యాచ్‌లు: 5 టీ20లు, 3 వన్డేలు
తేదీలు: జూలై 1 -- జూలై 19, 2026

**ఇండియా టూర్ ఆఫ్ శ్రీలంక:**
మ్యాచ్‌లు: 2 టెస్టులు, 2 టీ20లు
తేదీలు: ఆగస్టు 2026

**ఇండియా టూర్ ఆఫ్ బంగ్లాదేశ్**
మ్యాచ్‌లు: 3 వన్డేలు, 3 టీ20లు
తేదీలు: సెప్టెంబర్ 1 -- సెప్టెంబర్ 13, 2026

**ఇండియా టూర్ ఆఫ్ ఆఫ్ఘనిస్తాన్:**
మ్యాచ్‌లు: 3 టీ20లు
తేదీలు: సెప్టెంబర్ 2026

**ఏషియన్ గేమ్స్ 2026:**
ఫార్మాట్: టీ20
తేదీలు: సెప్టెంబర్ 19 - అక్టోబర్ 4
వేదిక: జపాన్

**వెస్టిండీస్ టూర్ ఆఫ్ ఇండియా:**
మ్యాచ్‌లు: 3 వన్డేలు, 3 టీ20లు
తేదీలు: అక్టోబర్ 2026
వేదిక: భారత్

**ఇండియా టూర్ ఆఫ్ న్యూజిలాండ్:**
మ్యాచ్‌లు: 2 టెస్టులు, 3 వన్డేలు, 5 టీ20లు
తేదీలు: అక్టోబర్ -- నవంబర్ 2026
వేదిక: న్యూజిలాండ్

**శ్రీలంక టూర్ ఆఫ్ ఇండియా:**
మ్యాచ్‌లు: 3 వన్డేలు, 3 టీ20లు
తేదీలు: డిసెంబర్ 2026 -- జనవరి 2027
వేదిక: భారత్

**బోర్డర్--గవాస్కర్ ట్రోఫీ (ఇండియా జం ఆస్ట్రేలియా)**
మ్యాచ్‌లు: 5 టెస్టులు
తేదీలు: జనవరి -- ఫిబ్రవరి 2027
వేదిక: భారత్

**కీలక టోర్నీలు**
వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ - జూన్ 2027 (అర్హత సాధిస్తే)
ఆసియా కప్ 2027 (వన్డే ఫార్మాట్) - జూలై 2027, బంగ్లాదేశ్
క్రికెట్ వరల్డ్ కప్ 2027 - అక్టోబర్-నవంబర్ 2027, దక్షిణాఫ్రికా/జింబాబ్వే/నమీబియా

# సమ్మర్ వేళ హీట్ పుట్టిస్తున్న ప్రభాస్ బ్యూటీ!





సీజన్ కి తగ్గట్టుగా ఫాలోవర్స్ ను పెంచుకోవడానికి అటు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ మరింత క్రేజ్ దక్కించుకుంటున్నారు సెలబ్రిటీలు. ముఖ్యంగా అకౌంట్ ఉంటే చాలు తమ అందాలు ఆరబోస్తూ.. అటు దర్శక నిర్మాతల కంట్లో కూడా పడుతున్నారని చెప్పాలి. ఈ క్రమంలోనే ఎంతోమంది హీరోయిన్స్ సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ గ్లామర్ వలకబోస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు . పైగా పబ్లిక్ ఈవెంట్లలో, సినిమా ఫంక్షన్లలో సందడి చేసిన ఈ ముద్దుగుమ్మలు. అందుకు సంబంధించిన ఫోటోలను తాజాగా తమ ఇన్స్టాగ్రామ్ ఖాతాల ద్వారా షేర్ చేస్తూ అభిమానులకు మంచి అందాల ట్రీట్ ఇస్తున్నారని చెప్పాలి.

ఇదిలా ఉండగా తాజాగా ప్రభాస్ బ్యూటీగా పేరు దక్కించుకున్న రిద్ధీ కుమార్.. ఇన్స్టాగ్రామ్ వేదికగా పంచుకున్న కొన్ని ఫోటోలు సోషల్ మీడియాలో మరింత వైరల్ గా మారుతున్నాయి. హెవీ ఎంబ్రాయిడరీ తో డిజైన్ చేసిన స్లీవ్ లెస్ లెహంగా ధరించిన ఈమె.. ముత్యాలతో అద్భుతంగా రూపొందించిన ఈ డ్రెస్. తన మేనిఛాయతో అందాలు ఒలకబోస్తూ ప్రేక్షకులను మరింత మెస్మరైజ్ చేస్తోంది. ముఖ్యంగా నెక్ ను గ్రీన్ కలర్ స్టోన్ చైన్ తో ఫుల్ ఫిల్ చేసింది. మొత్తానికైతే రిద్ధీ కుమార్ సోషల్ మీడియా వేదికగా షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాని షేక్ చేస్తోంది అనడంలో సందేహం లేదు. తన అందాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తూ సమ్మర్ వేళ మరింత హీట్ పుట్టిస్తుంది అని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ఇకపోతే తాజాగా నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఒక ఈవెంట్ కి హాజరైన ఈమె. అక్కడ వివిధ రంగాలలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి అవార్డులు అందుకున్న మహిళలను కలిసినందుకు తాను ఎంతో గర్వంగా ఫీల్ అవుతున్నాను అంటూ క్యాప్షన్ గా రాసుకొచ్చింది. ఇక

ప్రస్తుతం రిద్ధీ కుమార్ షేర్ చేసిన ఈ ఫోటోలు, ఇచ్చిన క్యాప్షన్ సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. మహారాష్ట్రలోని షిర్డి సమీపంలో ఉన్న కోపర్గావ్ ప్రాంతంలో ఒక సైనిక కుటుంబంలో జన్మించింది. ఈమె తండ్రి భారత సైన్యంలో అధికారి కాగా, ఈమె పూణేలోని ఫెర్గ్యూసన్ కళాశాల నుండి తత్వశాస్త్రంలో బ్యాచిలర్ డిగ్రీ అందుకుంది. సినిమాలోకి రాకముందు మోడల్ గా పనిచేసిన ఈమె.. పలు ఫ్యాషన్ షోలు , ప్రాంతీయ అందాల పోటీల్లో పాల్గొనింది. 2018లో రాజ్ తరుణ్ సరసన లవర్ అనే చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించిన ఈమె.. ఆ తర్వాత విరాజ్ అశ్విని సరసన అనగనగా ఓ ప్రేమ కథలో కనిపించింది. ఇకపోతే ప్రసిద్ధ క్యాడ్బరీ డైరీ మిల్క్ యాడ్ లో కూడా కనిపించిన రిద్ధీ ఇటీవల ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో వచ్చిన ది రాజా సాబ్ సినిమాలో హీరోయిన్ గా నటించి ఆకట్టుకుంది. ఇందులో రిద్ధీ తో పాటు నిధి అగర్వాల్ , మాళవిక మోహనన్ కూడా నటించిన విషయం తెలిసిందే. అటు టెలివిజన్ సిరీస్ లలో కూడా నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది రిద్ధీ కుమార్.



Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D. No. 41-1/5-1, Srinivasa Tower, Flat No. S2, Gowthami Nagar, Krishnalanka, Vijayawada, NTR Dist. editor GANTYADA APPARAO. PRGI Registration No. " APTEL/25/A4561" e-mail :editorpenpower@gmail.com, Mobile: 9059465965